

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

సాగునీటి ప్రాజెక్టులను వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. నేను చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి ప్రచార కార్యక్రమం అధికారపార్టీ వెన్నులో వణుకు పుట్టించింది. కాబట్టే నాపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయించారు. ప్రజా సమస్యలపై పోరాట పంథా వీడొద్దు... అక్రమ కేసులు నన్ను ఏం చేయలేవు. న్యాయం మనవైపు ఉంది. ధైర్యంగా పోరాటం చేయండి. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ రేపటికి వాయిదా 3

చంద్రబాబుకు న్యాయం ఆలస్యమవుతోంది: ఏపీ టుమారో 4

దళితుల పాలిట భస్మాసుర హస్తం జగన్: వర్ల రామయ్య 5


# న్యాయానికి సంకెళ్లు వీడేది ఎప్పుడు?



## 17ఏ పై సుప్రీం కోర్టులో తుది విచారణ నేడే

తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును జగన్‌రెడ్డి ప్రభుత్వం అక్రమంగా రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో నిర్బంధించి నేటికి 38 రోజులు. 45 సంవత్సరాలుగా తెలుగు జాతి ఉన్నతికి పలు హోదా ల్లో మచ్చలేకుండా శ్రమించిన నిత్య కృషీవలుడు చంద్రబాబు తెలుగు జాతికి, అవిభక్త ఆంధ్రప్రదేశ్‌కు, నవ్యాంధ్రలకు అంతర్జాతీయంగా ఖ్యాతి తెచ్చారు. అటువంటి మహెూన్నతుడు.. జగన్‌రెడ్డి కుట్రలో భాగంగా ఇన్నాళ్లుగా తానెంతగానో ప్రేమించే ప్రజలకు దూరంగా జైల్లో కాలం గడపాల్సి వచ్చింది. జగనాసుర పాలన వాస్తవ నేపథ్యంలో నవ్యాంధ్ర ప్రజలకు పట్టిన గ్రహణాన్ని విడిపించే ప్రయత్నంలో భాగంగా రాష్ట్ర మంతా కలియ తిరుగుతూ ప్రజల్లో ఆయన తీసు కొచ్చిన చైతన్యాన్ని చూసి బెంబేలెత్తిన జగన్ రెడ్డి పలు అక్రమ కేసులు పెట్టి వీలైనంత ఎక్కువ కాలం

- మిగతా 2లో..

### స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సుప్రీంకోర్టులో నేడు విచారణ

ఈ కేసులో ఇప్పటికే మూడు రోజుల పాటు సుప్రీంకోర్టులో జరిగిన ఇరుపక్ష వాదనలు మంగళవారం కొనసాగనున్నాయి. అవినీతి నిరోధక సవరణ చట్టం, 2018 లోని సెక్షన్ 17 ఏ ప్రకారం ఈ చట్ట ఉల్లంఘనకు పాల్పడి తమపై అక్రమ కేసును రాష్ట్ర సీఐడీ పెట్టిందని.. దీని ద్వారా ఈ చట్టంలోని ఉన్నత ఆశయాలు, లక్ష్యాలకు విరుద్ధంగా జగన్‌రెడ్డి ప్రభుత్వం వ్యవహ రించిందని.. ఈ చట్టం మేరకు తమకు లభించే రక్షణ కల్పించాలని చంద్రబాబు వేసిన పిటిషన్‌ను మొదట రాష్ట్ర హైకోర్టు తిరస్కరించగా ఆయన స్పెషల్ లీవ్ పిటిషన్ ద్వారా సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## చంద్రబాబు ఆరోగ్యంపై..

# సర్వత్రా ఆందోళన!

- వైద్యుల నివేదిక కోసం కోర్టును ఆశ్రయించిన న్యాయవాదులు
- నేడు విచారణ జరుపుతామన్న న్యాయమూర్తి

అమరావతి: టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యం విషయంలో కుటుంబ సభ్యులు, పార్టీ నేతల్లో సర్వత్రా ఆందోళన నెలకొంది. రాజ మహేంద్రవరం సెంట్రల్ జైల్లో ఉన్న బాబును అధికారులు, ప్రభుత్వం సరిగ్గా చూసుకోవట్లేదని.. అందుకే ఆయన అనారోగ్యానికి గురవుతున్నారని బాబు కుటుంబం కంగారు పడుతోంది. ఇప్పటికే డీ హైడ్రేషన్, చర్మ సంబంధిత అలర్జీ రావడంతో పాటు, బరువు ఒక్కసారిగా తగ్గిపోవడంతో ఇప్పుడు ఎక్కడ చూసినా చంద్రబాబు ఆరోగ్యంపైనే చర్చ జరుగుతోంది. ఇంత జరుగుతున్నప్పటికీ ఓ వైపు జైలు అధికారులు,మరోవైపు వైద్యాధికారులు.. ఇంకోవైపు వైసీపీ నేతలు

- మిగతా 2లో..



## దళితుడ్ని హత్య చేసిన వ్యక్తికి

# రెడ్ కార్పెట్ వేస్తారా?

### కాకినాడ దళితాగ్రహ భేరిలో అఖిల పక్ష నేతల మండిపాటు




కాకినాడ (చైతన్యరథం): దళితుడిని హత్య చేసిన వ్యక్తికి జగన్‌రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని టీడీపీ, అఖిలపక్ష నేతలు విరుచుకుపడ్డారు. స్వయంగా ముఖ్యమంత్రి పాల్గొంటున్న సమావేశాల్లోకూడా అనంతబాబుకు రెడ్ కార్పెట్ వేస్తున్నారని ధ్వజమెత్తారు.వైసీపీ ప్రభుత్వంలో దళితులపై జరుగుతున్న దాడులపైకాకినాడలో తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో సోమవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. హంతకుడు అనంతబాబుపై దళితా గ్రహభేరి పేరిట నిర్వహించిన సమావేశంలో వివిధ రాజ కీయ పక్షాలు, దళిత నేతలు పాల్గొన్నా రు. దళిత డ్రైవర్ను చంపేసి డోర్‌డెలివరీ చేసిన అనంతబాబుపై చర్యలులేవని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు,

- మిగతా 6లో..

# బందర్‌లో టెన్షన్.. టెన్షన్!

- మాజీ మంత్రి కొల్లును అదుపులోకి తీసుకున్న పోలీసులు
- రోజంతా పలు స్టేషన్లకు తిప్పుతూ వేధింపులు
- ఖండించిన అచ్చెన్న, లోకేష్
- ఇంటి వద్ద విడిచిపెడతామని రాత్రి 11 గంటలకు సమాచారం ఇచ్చిన పోలీసులు



మచిలీపట్నం: టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర సోమవారం చేపట్టిన సైకిల్ యాత్ర తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. యాత్రకు అనుమతి లేదంటూ ఉదయం కృష్ణా జిల్లా కేంద్రం మచిలీ పట్నంలో రవీంద్రను అదుపులోకి తీసుకున్న పోలీసులు రాత్రి వరకు ఆయనను వివిధ పోలీసు స్టేషన్లకు తిప్పారు.

- మిగతా 4లో..

# దింపుడు కళ్లెం ఆశలే!

- విశాఖ కేంద్రంగా పాలన పేరుతో జగన్‌రెడ్డి కొత్త కుట్ర
- మూడు సార్లు ముహూర్తాలు మార్పు
- ఎన్నికలకు మూడునెలల ముందు విశాఖకు
- నాలుగున్నరేళ్లుగా ఉత్తరాంధ్ర గుర్తుకురాలేదా?
- ఎన్నికల లబ్ధి కోసం ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే యత్నం
- జగన్‌రెడ్డి గ్యాంగ్ అంటే హడలెత్తిపోతున్న ఉత్తరాంధ్రవాసులు
- ఇప్పటి వరకు లక్షల కోట్ల ఆస్తుల దోపిడీ

4



చైతన్యరథం

# న్యాయానికి సంకెళ్లు వీడేది ఎప్పుడు?

## 17ఏ పై సుప్రీం కోర్టులో తుది విచారణ నేడే

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబును జైల్లోనే ఉంచాలనే కుట్రకు తెరతీశారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసు, ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు, ఫైబర్ గ్రిడ్ కేసు, అంగళ్లు కేసు ఈ కోవలోనివే.

### ప్రధానాంశమేంటి?

స్థూలంగా.. 17ఏ ఎలాంటి సందర్భాల్లో వర్తిస్తుంది అన్న అంశంపై చంద్రబాబు, సీఐడీ తరపు సీనియర్ న్యాయవాదులు వాదనలు వినిపిస్తున్నారు.

ప్రజోపయోగం కోసం ప్రభుత్వాధికారులు నిర్భీతితో తీసుకున్న నిర్ణయాలను తరువాత వచ్చిన ప్రభుత్వాలు రాజకీయ కక్షతో వాటిని తిరగదోడి సంబంధిత వ్యక్తులను వేధించకుండా నిరోధించే సదాశయంతో అవినీతి నిరోధక చట్టంలో 17ఏ పొందుపరిచారు. అయితే.. 17ఏ నవంబర్ 2018లో అమలులోకి వచ్చి నందున, అంతకుముందు తీసుకున్న నిర్ణయాలకు ఇది వర్తిస్తుందా అన్నది ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిశీలనలో ఉంది.

అవినీతి నిరోధక సవరణ చట్టం లక్ష్యాల మేరకు 2018కి ముందు తీసుకున్న నిర్ణయాలకు సంబంధించి విచారణకు కూడా 17ఏ వర్తిస్తుందని చంద్రబాబు తరపు న్యాయవాదులు గట్టిగా వాదించారు. సీఐడీ ఈ వాదనను వ్యతిరేకించింది.

ఇరుపక్షాల సుదీర్ఘ వాదనల అనంతరం.. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో విచారణ ఎప్పుడు ప్రారంభమైంది అన్న అంశం ఆధారంగా చంద్రబాబుకు 17 ఏ వర్తింపుపై నిర్ణయం తీసుకునే దిశలో వాద ప్రతివాదనలు జరుగుతూ మంగళవారం కొనసాగనున్నాయి.

2017లోనే స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అమలులో జీఎస్టీ చెల్లింపు ఎగవేత,ప్రభుత్వ ధనం దారి మళ్లింపుపై జీఎస్టీ డైరెక్టర్ జనరల్ అప్పటి రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారని, కనుక 17 ఏ అమలులోకి రాకముందే ఈ కేసులో విచారణ ప్రారంభమైనట్లుగా భావించాల్సి వుంటుందని.. కనుక చంద్రబాబుకు 17ఏ వర్తించదని సీఐడీ వాదన. అయితే.. ఆ లేఖ పన్నుల ఎగవేతకు సంబంధించిందని, దానితో చంద్రబాబుకుగానీ, ఆయన ప్రభుత్వానికిగాని ఎలాంటి సంబంధం లేదని చంద్రబాబు తరఫున న్యాయవాదులు వాదించారు. దీంతో పాటు.. సీబీఐ నమోదు చేసిన రిమాండ్ రిపోర్టులో.. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో 2021లో ప్రారంభమైన విచారణ ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదు అయిందని.. అందులో కనీసం చంద్రబాబు ప్రస్తావన కూడా లేదని.. దీని ప్రకారం కూడా ఆయనకు 17 ఏ వర్తిస్తుందని ఆయన తరపు న్యాయవాదులు గట్టిగా ప్రతివాదనలు చేశారు. చంద్రబాబు న్యాయవాదులు తెలిపిన వివరాల ప్రకారం ఆయనకు 17ఏ వర్తిస్తుందన్నట్లుగా కనబడుతోందని ఒక దశలో ద్విసభ్య ధర్మాసనంలోని ఒక న్యాయమూర్తి వ్యాఖ్యానించటం గమనార్హం.

గత శుక్రవారంనాడు సీఐడీ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ చేసిన కొన్ని వ్యాఖ్యలు, వాదనలు న్యాయనిపుణులను కొంత విస్మయానికి గురిచేశాయి. ఆయన చేసిన వ్యాఖ్యల్లో కొంత అసంబద్ధత స్పష్టంగా కనిపించిందని, తద్వారా తమవాదనల్లో కొంత బలహీనతను వారే ప్రదర్శించుకున్నారని నిపుణులంటున్నారు.

### న్యాయానికి సంకెళ్లు వీడేది ఎప్పుడు?

సుప్రీం కోర్టులో గత శుక్రవారం జరిగిన విచారణల సందర్భంగా ఇరుపక్షాలు తమ వాదనలను మంగళవారం ముగించాలని ఒక అంగీకారానికి వచ్చారు. సీఐడీ తరపు న్యాయవాది రోహత్గీ మంగళవారం మరి కొంత సమయం తమ వాదన వినిపిస్తానని చెప్పగా.. తదనంతరం తాముక్లుప్తంగా ప్రతిస్పందిస్తామని చంద్రబాబు తరపు న్యాయవాది హరీష్ సాల్వే స్పష్టం చేశారు. ఈ మేరకు వాద ప్రతివాదనలు మంగళవారం ముగియనుండగా ద్విసభ్య ధర్మాసనం తీర్పు ఎప్పుడిస్తుంది అన్న అంశం పై ఉత్కంఠ నెలకొంది.



ధర్మాసనం ముందు ఉన్న మార్గాలు ఇలా ఉండవచ్చునని న్యాయ నిపుణులు అంటున్నారు.

1. చంద్రబాబుకు 17 ఏ కింద రక్షణ లభిస్తుంది కనుక ఈ సెక్షన్ ప్రకారం స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఆయనపై నేరారోపణ చేసేముందు సీఐడీ గవర్నర్ అనుమతి తీసుకోనందున ఈ కేసును కొట్టివేయటం.
2. చంద్రబాబుకు 17 ఏ వర్తించదు. కనుక కేసును కొనసాగించటం.
3. వాదనల పూర్తి అనంతరం ధర్మాసనం తమ తీర్పును రిజర్వ్ చేయటం
4. ద్విసభ్య ధర్మాసనం ఏకాభిప్రాయానికి రాలేకపోవటం. ఇలా జరిగితే ఈ అంశాన్ని విస్తృత ధర్మాసనానికి పంపవలసి వస్తుంది.

ఇప్పటివరకు సుప్రీం కోర్టులో జరిగిన ఇరుపక్షాల వాదనలను నిశితంగా గమనించిన న్యాయ నిపుణులు తీర్పు చంద్రబాబుకు అనుకూలంగా రావటానికే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇది చాలా ప్రాధాన్యత కలిగిన కేసని.. చంద్రబాబుకు వ్యతిరేకంగా తీర్పు వస్తే రాజకీయాల్లో కక్షపూరిత ధోరణులు పెచ్చుమీరి కలుషితమౌతాయని.. తద్వారా అవినీతి నిరోధక సవరణ చట్టం సెక్షన్ 17 ఏ ఉద్దేశం నిర్వీర్యం అవుతుందని వారంటున్నారు.

ఒకవేళ ధర్మాసనం తీర్పు చంద్రబాబుకు ప్రతికూలంగా వస్తే చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ కేసుతో పాటు ఇతర కేసుల్లో బెయిల్ తీసుకుని బయటకు రావాల్సివుంటుంది. స్కిల్ కేసులో బెయిల్ కోసం ఇప్పటికే హైకోర్టులో పిటిషన్ వేశారు. ఫైబర్ గ్రిడ్ కేసులో ముందస్తు బెయిలుపై సుప్రీంకోర్టులో మంగళవారం విచారణ జరగనుంది. అంగళ్లు కేసులో చంద్రబాబుకు ఇప్పటికే హైకోర్టు బెయిలు మంజూరు చేసింది.

సుప్రీం కోర్టులో 17ఏ వర్తింపు అంశంపై చంద్రబాబుకు అనుకూలంగా తీర్పు వస్తే సీఐడీ ఇప్పటిదాక నమోదు చేసిన కేసులన్నీ ఎగిరిపోతాయి. చంద్రగ్రహణం వీడేదెప్పుడన్న ఉత్కంఠ దేశ విదేశాల్లో తీవ్ర స్థాయిలో నెలకొనివుంది.

### సుప్రీంకోర్టుకు దసరా సెలవులు

దసరా సందర్భంగా సుప్రీంకోర్టుకు ఈ నెల 21 నుంచి 28 దాక సెలవు దినాలు. శని, ఆదివారాల సందర్భంగా అంతకు ముందు, తరువాత కూడా న్యాయస్థానానికి సెలవులే. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మంగళవారం జరిగే వాద ప్రతివాదాల తరువాత ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేసినా.. 17ఏ విషయం తీవ్రత దృష్ట్యా ఈ శుక్రవారంలోపే సుప్రీం కోర్టు తీర్పు రావచ్చని న్యాయ నిపుణుల అభిప్రాయం.

# చంద్రబాబు ఆరోగ్యంపై.. సర్వత్రా ఆందోళన!

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కొక్కరు ఒక్కోలా మీడియా ముందు మాట్లాడుతుండటంతో అసలు సెంట్రల్ జైలులో ఏం జరుగుతోందని సామాన్యుడు సైతం అనుమానం వ్యక్తంచేస్తున్న పరిస్థితి. జైలు అధికారులను లిఖిత పూర్వకంగా కోరినా చంద్రబాబు కుటుంబ సభ్యులకు కూడా మెడికల్ రిపోర్ట్ ఇవ్వకపోవడంపై ఆందోళనతో పాటు, అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. 12వ తేదీ తర్వాత నిర్వహించిన పరీక్షలకు సంబంధించి మెడికల్ రిపోర్టును జైలు అధికారులు బయటకు ఇవ్వలేదని, మెడికల్ రిపోర్ట్‌లో పేర్కొన్న అంశాలను దాచి పెట్టి హెల్త్ బులిటెన్ ఇవ్వడంపై పార్టీ నేతలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు ఆరోగ్యంపై ఏసీబీ కోర్టులో ఆయన తరఫు న్యాయవాదులు పిటిషన్ దాఖలు చేశారు. చంద్రబాబు ఆరోగ్యంపై తమకు ఎలాంటి రిపోర్ట్ ఇవ్వటం లేదని పిటిషన్‌లో చంద్రబాబు తరఫు న్యాయవాదులు పేర్కొన్నారు. చంద్రబాబు ఆరోగ్యంపై తమకు ఆందోళన ఉందంటూ పిటిషన్‌లో న్యాయవాదులు ప్రస్తావించారు. చంద్రబాబు ఆరోగ్యంపై తమకు హెల్త్ బులిటెన్ రిలీజ్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని పిటిషన్‌లో న్యాయవాదులు పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ చేపడతానని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి తెలిపారు.

కాగా చంద్రబాబు ఆరోగ్యంపై నివేదిక తాలుకు ఒరిజినల్ పత్రాలు తమకూ ఇంకా అందలేదని కోర్టు తెలిపిందని న్యాయవాదులు చెప్పారు. అందువల్లనే తాము మెడికల్ రిపోర్ట్ ఇవ్వలేకపోతున్నామని కోర్టు తెలిపిందన్నారు.

### అందుకే అనుమానాలు..

ఇలాఉంటే చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి, డాక్టర్ల సూచనలను సమగ్రంగా తెలిపే రాజమహేంద్రవరం జీజీహెచ్ చర్మవ్యాధుల నిపుణులైన వైద్యులు ఇచ్చిన నివేదికను తొక్కి పెట్టి వేరే వైద్యులను పిలిపించి ఇష్టమైన నివేదికలు ఇప్పిస్తున్నారు. అధికారులు నిర్దేశించిన అంశాలను మాత్రమే ప్రస్తావిస్తూ హెల్త్ బులిటెన్ ఇస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. హెల్త్ బులిటెన్ అసమగ్రంగా ఉండడం, కుటుంబ సభ్యులు అడిగినా చంద్రబాబు ఆరోగ్యంపై వైద్య నివేదిక ఇవ్వకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. ఈ నెల 12వ తేదీన చంద్రబాబుని పరీక్షించిన వైద్యుల బృందం ఆయనకు ఛాతి, గడ్డం, వీపు, చేతులు, మెడ భాగంలో దద్దుర్లు, స్కిన్ ఎలర్జీతో బాబు బాధపడుతున్నారని ఆయనను చల్లని వాతావరణంలోనే ఉంచాలని నివేదిక అందించారు. అయితే వైసీపీ ప్రభుత్వం, అధికారులు కలిసి రిపోర్ట్ ఇచ్చి రెండు రోజులు గడిచినా దానిని బయటపెట్టలేదు. గత శనివారం సాయంత్రం ఇంకా కొద్దిసేపట్లో కుటుంబసభ్యులు లోకేష్, భువనేశ్వరి, బ్రాహ్మణి ములాఖత్‌లో భాగంగా చంద్రబాబుని కలవడానికి రాజమండ్రి సెంట్రల్ జైలుకి వెళ్లనుండడంతో ఎటూ ఈ విషయం ఇంకా దాచలేము అని భావించే డాక్టర్లు ఇచ్చిన నివేదికను ప్రభుత్వం బయట పెట్టిందని టీడీపీ నేతలు విమర్శిస్తున్నారు.

చంద్రబాబుకు చల్లని వాతావరణం కల్పించాలనే డాక్టర్ల సూచనలను దాచి పెట్టి తొలుత అధికారులు హెల్త్ బులిటెన్ ఇచ్చారు. జైలులో ములాఖత్ సమయంలో లోకేష్.. రాజమహేంద్రవరం వైద్యులు ఇచ్చిన నివేదికపై జైళ్లశాఖ డీఐజీ రవికిరణ్‌ను ప్రశ్నిస్తే ఆయన స్పందించలేదు. కావాలంటే కోర్టుకు చెప్పుకోమని ఆయన నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లుగా తెలుస్తోంది. తరువాత మెడికల్ రిపోర్ట్ బయట పడడం, దాని ద్వారా కోర్టుకు వెళ్లడంతో చంద్రబాబు బ్యారెక్‌లో ఏసీ ఏర్పాటుకు ఏసీబీ న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చింది. చంద్రబాబు డీ హైడ్రేషన్‌కు గురయిన విషయాన్ని తొలుత అధికారులు ఖండించారు. తరువాత డీ హైడ్రేషన్ నిజమే అని అంగీకరించారు.

జైల్లో చంద్రబాబు ఆరోగ్యాన్ని పరిశీలించిన రాజమహేంద్రవరం జీజీహెచ్ చర్మవైద్య నిపుణులు, అసోసియేట్ ప్రొఫెసర్ సూర్యనారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ సునీత నివేదికలను తొక్కి పట్టి.. జనరల్ సర్జరీ అసోసియేట్ ప్రొఫెసర్ శివకుమార్ అనే వైద్యుడ్ని ప్రెస్ మీట్‌కు తీసుకు వచ్చి కొత్తకథలు చెప్పించారు. ఈ డాక్టర్ శివకుమార్ చెప్పిందేమిటంటే ఇప్పుడున్న వాతావరణంలో అందరికీ డీ హైడ్రేషన్ వస్తుందట. చంద్రబాబుకు గతంలో ఉన్న ఆరోగ్య సమస్యలు తెలియవట.

ఆయనను ఆస్పత్రికి తరలించాల్సిన అవసరమే లేదట. మరి జీజీహెచ్ వైద్యులు ఇచ్చిన నివేదిక సంగతేమిటంటే.. దాన్ని బయట పెట్టలేమని కోర్టుకు పంపిస్తామని చెబుతున్నారు. శివకుమార్ డాక్టర్ లా మాట్లాడకుండా వైసీపీ నేతలు మాట్లాడినట్లుగా మాట్లాడటం మీడియా ప్రతినిధుల్ని కూడా ఆశ్చర్య పరిచింది. 67 కేజీలు బరువున్నారని.. ఉత్సాహంగా ఉన్నారని కథలు చెప్పుకొచ్చారు. మరి చంద్రబాబుకు ఉన్న సమస్యలు ఏమిటంటే.. చర్మంపై దద్దుర్లు వస్తున్నాయని.. చల్లటి వాతావరణంలో ఉంచాలని సిఫారసు చేశామని చెప్పుకొచ్చారు.

చంద్రబాబుకు సౌకర్యాలు అందకుండా, ఆరోగ్య సమస్యలకు సరైన వైద్యం అందకుండా సమస్యలు తీవ్రం అయ్యేలా... జైలు అధికారులపై ప్రభుత్వ పెద్దలు ఒత్తిడి తెస్తున్నారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

కుట్ర లేకపోతే చంద్రబాబు ఆరోగ్య సమస్యల విషయంలో వైద్యులు ఇచ్చిన నివేదిక ఇవ్వడానికి అధికారులకు వచ్చిన ఇబ్బంది ఏమిటని కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. ఎప్పటికిప్పుడు మెడికల్ రిపోర్ట్ తమకు ఇస్తేనే వ్యక్తిగత వైద్యుల ద్వారా అవసరం అయిన మందులు పంపే అవకాశం ఉంటుందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. చంద్రబాబు హెల్త్ విషయంలో వాస్తవాలను దాచిపెట్టే ప్రభుత్వం వైఖరిపై కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.

### ఆరోగ్యంపైనా కారుకూతలే..

కుటుంబసభ్యులు, టీడీపీ నేతలు.. చంద్రబాబు డీహైడ్రేషన్, స్కిన్ ఎలర్జీతో బాధపడుతున్నారని, బరువు కూడా తగ్గిపోయారని, వైసీపీ ప్రభుత్వం సత్వరమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలంటూ బాబు ఆరోగ్యంపై తమకు ఆందోళనగా ఉంది అంటూ తమ బాధను పంచుకున్నారు. దీనిపై వైసీపీ నేతలు వారికి అలవాటైన భాషలో, రాజకీయాలలో ప్రతిపక్ష పార్టీ నేతలను ఇంతలా కించపరచొచ్చా.. అన్నట్లుగానే ప్రతిస్పందించారు.

ఒకరేమో బాబు జైల్లో ఉండి రాష్ట్రంలో కుట్రలకు వ్యూహాలు పన్నుతున్నారు అని, మరొకరేమో బాబు జైల్లోనే సంతోషంగా ఉన్నారని, జైలుకి వచ్చాక బాబు బరువు పెరిగారని, బాబు కి ఇంటి నుండి వచ్చే భోజనం ఒక్కసారి లోకేష్‌కు పెట్టి పరీక్షించిన తరువాతనే బాబుకి పంపాలంటూ ఇష్టానుసారంగా మాట్లాడిన తీరును టీడీపీ అభిమానులే కాకుండా సామాన్య ప్రజలు కూడా అసహ్యించుకువటున్నారు. బాబుకి న్యాయ స్థానాలలో బెయిలు రాకపోవడంతో ఇటువంటి డ్రామాలకు తెరలేపారు.. ఇది తెలుగు డ్రామా పార్టీ అంటూ వైసీపీ నేత విజయసాయిరెడ్డి తన సామాజిక మాధ్యమాల్లో స్పందించారు.

అసలు చంద్రబాబుని ఈ ప్రభుత్వం ఎంచెయ్యాలని చూస్తోందో తమకు అర్థం కావడం లేదని, చంద్రబాబు ఆరోగ్యంపై వైసీపీ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితి లేదని టీడీపీ నేతలు తెగేసి చెప్తున్నారు. చంద్రబాబుకి అనుకోనిది ఏమైనా జరిగితే దాని పూర్తి బాధ్యత జగన్ ప్రభుత్వానిదే అంటూ వైసీపీ నేతలను, ప్రభుతాన్ని హెచ్చరిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఒక విజనరీ నాయకుడికి ఇటువంటి పరిస్థితి రావటం మాత్రం అత్యంత దురదృష్టకరమనే చెప్పాలి. రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి అధికారం వేదిక కాకూడదని ప్రభుత్వాలు గ్రహించాలి.

## చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటీషన్ విచారణ రేపటికి వాయిదా

అమరావతి: ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ వాయిదా పడింది. ఈ పిటీషన్‌ను ఈ నెల 18వ తేదీ (బుధవారం) విచారించనున్నట్లు ఏపీ హైకోర్టు వెల్లడించింది. చంద్రబాబు దాఖలు చేసిన పిటీషన్‌కు 500పేజీల వివరణతో సీఐడీ కౌంటర్ దాఖలు చేసింది. దీంతో చంద్రబాబు పిటీషన్‌ను బుధవారం విచారిస్తామని పేర్కొంటూ విచారణను జడ్జి వాయిదా వేశారు. అప్పటి వరకూ ముందస్తు బెయిల్ పొడిగించారు. ఏసీబీ కోర్టులో పీటీ వారెంట్‌పై కూడా అప్పటి వరకూ విచారించవద్దని ఆదేశాలు జారీ చేసింది.

## టీడీపీ రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడిగా చమర్తి జగన్‌మోహన్ రాజు

అమరావతి:తెలుగుదేశంపార్టీ రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడిగా చమర్తి జగన్‌మోహన్‌రాజును నియమించినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## ఐఆర్ఆర్ కేసులో మాజీ మంత్రి నారాయణ సతీమణికి ఊరట

అమరావతి: అమరావతి ఇన్నర్‌రింగ్ రోడ్డు అలైన్మెంట్ కేసులో మాజీ మంత్రి నారాయణ సతీమణి రమాదేవితో పాటు మరో ముగ్గురికి హైకోర్టులో ఊరట లభించింది. ఈ నలుగురు ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించగా.. ఈ పిటీషన్‌పై ఈరోజు(సోమవారం) విచారణ జరిగింది. వీరందరిని సీఆర్‌పీసీలోని 41ఏ కింద నోటీసులు ఇచ్చి విచారిస్తామని సీఐడీ పేర్కొంది. న్యాయవాది సమక్షంలో విచారణ జరుపుతామని సీఐడీ న్యాయవాది చెప్పారు. దీంతో పిటీషన్‌లను న్యాయమూర్తి జస్టిస్ సురేష్ రెడ్డి డిస్పోజ్ చేశారు.

## జగన్‌కు కోర్టులంటే లెక్కలేదు: సీపీఐ రామకృష్ణ

అమరావతి: డిసెంబర్‌లో విశాఖ కు మకాం మారుస్తానని, ఇక అక్కడి నుంచే పాలన సాగిస్తామని సీఎం జగన్ చేసిన ప్రకటనపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ మండిపడ్డారు. సోమవారం రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కోర్టులంటే లెక్క లేదా అని ప్రశ్నించారు. విశాఖను పరిపాలన రాజధానిగా డిసెంబర్ నుంచి పాలన ప్రారంభిస్తానని జగన్మోహన్ రెడ్డి ప్రకటించడం విచారకరం. రాజధాని అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉండగా సీఎం జగన్ బాధ్యతారహితంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి తన వ్యక్తిగత నివాసం ఎక్కడైనా ఏర్పాటు చేసుకోవచ్చుగాని రాజధానిపై ఏకపక్ష నిర్ణయం తగదని రామకృష్ణ స్పష్టం చేశారు.

# చంద్రబాబు ఆరోగ్యంపై సజ్జల సారథ్యంలో భారీ కుట్ర: బుచ్చయ్య చౌదరి

రాజమండ్రి: తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఆరోగ్యం విషయంలో జైలు అధికారులు, వైద్యులు సక్రమమైన విధానంలో హెల్త్ బులిటెన్ విడుదల చేయటం లేదని టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆరోపించారు. సోమవారం ఆయన రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సారథ్యంలో భారీ కుట్ర జరుగుతోందని, చంద్రబాబు ప్రాణాలకే ముప్పు తెచ్చే కార్యక్రమం నడుస్తోందని అనుమానిస్తున్నామన్నారు. చంద్రబాబుకు జైల్లో ప్రాణహాని ఉందన్నారు. వైసీపీ నేతలు మనుషులా.. పశువులా.. వారిని పిచ్చి ఆసుపత్రిలో చేర్చాలన్నారు. చంద్రబాబుపై కుట్ర చేస్తున్నారనే అనుమానం కలుగుతోందన్నారు. హెల్త్ బులిటెన్‌లో పూర్తి వివరాలు కుటుంబ సభ్యులకు



ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు.

చంద్రబాబుని మానసికంగా దెబ్బతీయాలని చూస్తున్నారని, బాబుకు ప్రపంచ వ్యాప్తంగా సంఘీభావం పెరగటంతో తాడేపల్లి ప్యాలెస్ వణికిపోతోందని బుచ్చయ్య చౌదరి అన్నారు. జైలులో డ్రోన్ కెమెరా ఎందుకు ఎగిరిందని ప్రశ్నించారు. సజ్జల రామకృష్ణారెడ్డి ప్రజా స్వామ్యాన్ని హరిస్తున్నారని, వైసీపీ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రులు కొట్టు సత్యనారాయణ, నారాయణస్వామి, తప్పుడు మాటలు మానుకోవాలని హితవు పలికారు. బాబాయ్ హత్య కోసం ఢిల్లీ చుట్టూ, కేంద్రం చుట్టూ తిరిగింది ఎవరన్నారు. రాజధానిని విశాఖకు తరలిస్తామని బహిరంగంగా చెప్పే దమ్ము, ధైర్యం సీఎం జగన్ కు లేదని గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు.

# చంద్రబాబును ఎదుర్కోలేకే స్కిల్ కేసు కట్టుకథలు: కిలారు రాజేష్

## సీఐడీ విచారణకు హాజరు.. నేడు కూడా విచారణ

అమరావతి: చంద్రబాబును నేరుగా ఎదుర్కోలేకే స్కిల్ డెవలప్‌మెంట్ కేసు కట్టుకథలు అల్లారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సన్నిహితుడు కిలారు రాజేష్ అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సోమవారం సీఐడీ విచారణకు రాజేష్ హాజరయ్యారు. రెండు రోజులు క్రితం రాజేష్‌కు సీఐడీ అధికారులు నోటీసులు ఇచ్చారు. తాడేపల్లిలోని సిట్ కార్యాలయంలో విచారణ కొనసాగింది. తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని హైకోర్టులో రాజేష్ పిటిషన్ వేయగా, స్కిల్ కేసులో రాజేష్‌ను నిందితుడిగా చేర్చలేదని కోర్టుకు సీఐడీ తెలిపింది. అవసరమైతే ఆయనకు సీఆర్పీసీలోని 41ఏ కింద నోటీసులు ఇచ్చి విచారిస్తామని చెప్పింది. సోమవారం విచారణకు హాజరు కావల్సిందిగా రాజేష్‌కు సీఐడీ నోటీసులు జారీచేసింది. రాజేష్ విచారణ సందర్భంగా టీడీపీ నేతలు పెద్ద ఎత్తున సిట్ కార్యాలయానికి తరలివచ్చారు.కిలారు రాజేష్‌ను మంగళవారం కూడా విచారణకు రావాలని సీఐడీ నోటీసులు ఇచ్చింది. విచారణ అనంతరం రాజేష్ మాట్లాడుతూ నేను ఇక్కడే ఉన్నా ఎక్కడికి పారిపోలేదన్నారు. తప్పుడు వార్తలు రాసే వారిపై న్యాయపరంగా ముందుకెళ్తానన్నారు. స్కిల్ కేసులో నా ప్రమేయం లేదు అని చెప్పానన్నారు. సీఐడీ అధికారులు మొత్తం 25 ప్రశ్నలు అడిగారు, అందులో 10 ప్రశ్నలు స్కిల్ డెవలప్‌మెంట్ గురించి అడిగారు. మిగిలినవి వ్యక్తిగత



విషయాలపై అడిగారన్నారు. న్యాయవాది సమక్షంలో విచారణ జరిగిందన్నారు.

## అమరావతి రైతులకు కౌలు చెల్లింపుపై హైకోర్టులో విచారణ వాయిదా

అమరావతి: రాజధాని అమరావతిలో భూములిచ్చిన రైతులకు కౌలు చెల్లింపుపై హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. రాజధాని పరిరక్షణ సమితి, రైతు సమాఖ్య పిటీషన్‌లపై హైకోర్టులో విచారణ జరుగగా.. రైతుల తరపున సీనియర్ న్యాయవాది ఉన్నం మురళీధర్ వాదనలు వినిపించారు. సీఆర్డీఏకి చట్టబద్ధత లేదని, భూ




సమీకరణ ఒప్పందం నిబంధనలకు ఆమోదం లేదని కడపకుచెందిన వ్యక్తి ఇంప్లీడ్ పిటీషన్‌దాఖలు చేశారు. ఎల్‌పీఎస్ నిబంధనలు శాసనసభ ఆమోదం పొందలేదని పిటిషనర్ పేర్కొన్నారు. రైతులకు కౌలు చెల్లించేందుకు వీలులేదని పేర్కొంటూ ఇంప్లీడ్ పిటిషన్ వేశారు. ఇంప్లీడ్ పిటీషన్‌ను హైకోర్టు అనుమతించగా.. దీనిపై రైతుల తరపు న్యాయవాది ఉన్నం మురళీధర్ అభ్యంతరం తెలిపారు. తమ మధ్యంతర దరఖాస్తును పరిష్కరించాలని వాదనలు వినిపించారు. రాజధాని రైతుల కౌలు చెల్లింపుపై ప్రభుత్వం కౌంటర్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై వాదనలు వినాలని కోర్టును న్యాయవాది మురళీధర్ అభ్యర్థించారు. దీంతో దసరా పండుగ సెలవుల తరువాత వింటామని హైకోర్టు విచారణను వాయిదా వేసింది.

## రైతు సమస్యలపై టీడీపీతో కలిసి పోరాడుతాం: నాదెండ్ల

గుంటూరు: కృష్ణా డెల్టాలో నీరందక పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదని జనసేన నేత నాదెండ్ల మనోహర్ విమర్శించారు. గుంటూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం జగన్‌కు పరిపాలనపై



అవగాహన లేకపోవటంతో వ్యవసాయం, పరిశ్రమలు కుదేలైపోయాయని తెలిపారు. జగన్‌కు సరైన ప్రణాళిక లేకపోవటం వల్లనే పంటలకు సాగునీరు ఇవ్వలేకపోతున్నారన్నారు. రాజధాని విషయంలో ఈ ప్రాంత ప్రజలకు సీఎం జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంత ప్రజలను మోసం చేసి వైజాగ్ ఎందుకు వెళ్ళాలో చెప్పాల్సిన బాధ్యత సీఎంపై ఉందన్నారు. ఆరు లక్షల మంది నిరుద్యోగులు, ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతు సమస్యలపై టీడీపీతో కలిసి పోరాడుతామని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.



పక్కా ఇళ్ళు
పేదవారి కోసం దేశంలోనే
ప్రప్రథమంగా
పక్కా ఇళ్ళు
కట్టించి ఇచ్చిన
అన్న ఎన్.టి.ఆర్.
– టి.డి.జనార్ధన్



మన చంద్రన్న
అభివృద్ధి, సంక్షేమ విజనరీ
ఇన్‌పుట్ సబ్సిడీ
వరదలు, తుఫాన్లలో
నష్టపోయిన 40 లక్షల మంది
రైతులకు జాతీయ విపత్తుల
సంస్థ ప్రమాణాలకు మించి
పరిహారం అందించారు
మన చంద్రన్న
- టి.డి. జనార్ధన్

యువతకు ఇచ్చిన హామీలు
ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?
232 99% హామీల అమలు అంటే ఇదేనా?




యువత - ఉపాధి

నేడు
ప్రభుత్వ కాంట్రాక్టులు
50% యువతకు
ఇస్తామని చెప్పి అన్ని పనులు,
పదవులు ఒక వర్గానికే
కట్టబెట్టారు.

ఉపాధి లేకుండా యువతను నిర్వీర్యం చేస్తున్న జగన్‌రెడ్డి

చైతన్యరథం

# దింపుడు కళ్లం ఆశలే!

## విశాఖ కేంద్రంగా పాలన పేరుతో జగన్‌రెడ్డి కొత్త కుట్ర

[illegible]

# బందర్‌లో టెన్షన్.. టెన్షన్!

[illegible]

# చంద్రబాబుకు న్యాయం ఆలస్యమవుతోంది: ఏపీ టుమారో

## 36 లక్షల డిజిటల్ సంతకాలను సీజే కార్యాలయంలో అందజేత

[illegible]

# అమరావతి అసైన్డ్ భూముల కేసు రీ ఓపెన్

## విచారణ నవంబర్ 1కి వాయిదా

[illegible]

# ఉత్తరాంధ్ర కోరేది అభివృద్ధేగానీ.. క్యాంప్ ఆఫీస్ కాదు

- దోచుకునేందుకే విశాఖకు జగన్‌రెడ్డి అండ్ కో
- ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం ఈ నాలుగున్నరేళ్లలో ఒక్కసారి కూడా గుర్తుకు రాలేదా?
- జగన్ సర్కార్ ముచ్చట కేవలం మూడు నెలలే
- ప్రభుత్వంపై టీడీపీ విశాఖ నేతల మండిపాటు



అమరావతి నుంచి ప్రభుత్వ కార్యాలయాలు తరలించరాదని హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చినప్పటికీ జగన్ ప్రభుత్వం కోర్టులంటే గౌరవం లేకుండా దొడ్డిదారిన విశాఖకు రాజధానిని మార్చేందుకు ప్రయత్నిస్తుందని విశాఖ టీడీపీ నేతలు మండిపడ్డారు. ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం గురించి ఈ నాలుగున్నర సంవత్సరాల్లో మీకు తెలియలేదా? ఎన్నికలకు 5 నెలలు ముందుగానే గుర్తించారా!. అలా అయితే ఉత్తరాంధ్రకంటే వెనుకబడిన రాయలసీమ పరిస్థితి ఏమిటి? 2014 విభజన చట్టంలో వెనుకబడిన ప్రాంతాలకు ఇవ్వాల్సిన పెండింగ్ మొత్తం 350 కోట్లు రాబట్టడంలో ఎందుకు నిర్లక్ష్యం వహించారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికై వీడియో కాన్ఫరెన్సులు ద్వారా సమీక్ష చేసి, జిల్లా స్థాయి యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసి వాటి అభివృద్ధిని సమీక్షించ వచ్చు కదా !. జీవోలో పేర్కొన్న నీతి అయోగ్ ఆకాంక్ష పూరిత జిల్లాల పథకం 2015 నుంచి అమలులో ఉన్నదే కదా, ఈ రోజే ఎందుకు గుర్తుకురావాలి? అని విశాఖ టీడీపీ నేతలు జగన్‌ను నిలదీశారు. సోమవారం విశాఖ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నేతలు మాట్లాడుతూ...

### జగన్ విశాఖ వస్తుంటే ప్రజలు ఆందోళన చెందుతున్నారు : బండారు సత్యనారాయణమూర్తి

జగన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు విశాఖపట్నంలో ఒక విమానాశ్రయం ఉండగా, మరొక భోగాపురం విమానాశ్రయం ఎందుకని... తాను అధికారంలోకి వస్తే రైతుల భూములను తిరిగి ఇచ్చేస్తానని వాగ్దానం చేసి... నేటికి అదే భోగాపురం విమానాశ్రయానికి రెండవసారి శంకుస్థాపన చేసి ఘనుడు జగన్ రెడ్డి అని మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా భోగాపురం ఎయిర్ పోర్టు కోసం గతంలో సేకరించిన భూమిలో 500 ఎకరాలు వైసీపీ నేతలు మాయం చేశారని, పర్యావరణానికి హానికలిగిస్తూ రుషికొండను బోడిగుండు చేసి, అక్కడ నిర్మించిన భవనాన్ని ఒకసారి అది పర్యాటక భవనమని, కాదు సీఎం క్యాంప్ ఆఫీస్ అని విభిన్న ప్రకటనలు చేస్తూ ప్రజల్ని పిచ్చివాళ్లను చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సీఎం క్యాంప్ ఆఫీస్ రాకముందే విశాఖలో విలువైన భూముల్ని, సహజ సంపదని వైసీపీ నేతలు ఆక్రమించారని, ఉత్తరాంధ్రలో బీచ్ శాండ్, బాక్సైట్ వంటి సహజన వనరులను కొల్లగొట్టారని అన్నారు. ప్రశాంత నిలయముగా ఉన్న ఉత్తరాంధ్రను గంజాయి కేంద్రంగా మార్చారని, సీఎం క్యాంప్ ఆఫీస్ విశాఖకు తరలివస్తే ఇంకా ఎలాంటి ఘోరాలు చూడాలో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారని బండారు ఆవేదన వ్యక్తం చేశారు.

### సీఎం పదవి నుంచి దిగిలోపు జగన్ విశాఖకు రారు : గంటా శ్రీనివాసరావు

సీఎం జగన్ విశాఖ ఎందుకు వచ్చారో ఎవరికీ తెలియదని, జగన్ గాలిలోనే వచ్చి ప్రారంభోత్సవాలు చేసి గాలిలోనే వెళ్లారని మాజీ మంత్రి గంటా శ్రీనివాస రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ సర్కార్ ముచ్చట కేవలం మూడు నెలలేనని, 2024 ఎన్నికల్లో జగన్ దిగిపోవడం ఖాయమన్నారు. చంద్రబాబు సీఎం కావడం తథ్యమని, విశాఖకు జగన్ రావడంపై కుప్పి గంతులు వేస్తున్నారని అన్నారు. దసరాకి కాకుండా... క్రిస్మస్‌కి విశాఖకు జగన్ వస్తున్నారట... ఉత్తరాంధ్రపై జగన్‌కి కక్ష ఉంది.. విజయమ్మను, సిటీలో వైసీపీ ఎమ్మెల్యేలను ఓడించారని కక్ష పెట్టుకున్నారని గంటా శ్రీనివాసరావు తెలిపారు. సీఎం పదవి నుంచి దిగిలోపు జగన్ విశాఖకు రారు, ఎన్నికలు వరకు ఈ డ్రామా నడుపుతారు. గత సీఎంలు విశాఖ వచ్చినప్పుడు రాజకీయ పార్టీలనేతలను కలిసేవారు. ప్రతి పక్ష నేతలు అంటే.. జగన్‌కి ఒళ్ళు మంట.. ప్రజా సమస్యలు వినే ఇంగిత జ్ఞానం లేదని, పరదాల మాటున పర్యటనలు చేసి వెళ్లిపోతున్నారని మండిపడ్డారు.

### ఉత్తరాంధ్రాను వైసీపీ నేతలు దోచుకుంటున్నారు : వేపాడ చిరంజీవిరావు

సీఎం అపాయింట్‌మెంట్ కోసం కలెక్టర్‌ను అడిగితే ఇవ్వకుండా మమ్మల్ని హౌజ్ అరెస్టు చేశారని, వైసీపీ సీనియర్ నేతలు బొత్స, ధర్మాన తీరు చూస్తే జాలి వేస్తుందని, ఉత్తరాంధ్రలో టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధిని..తన అభివృద్ధిగా జగన్ చెప్పుకుంటున్నారని టీడీపీ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవీరావు మండిపడ్డారు. జగన్ హయాంలో ఒక్కొక్క ప్రాంతంలో ఒకొక్క సామంత రాజులను పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నేతలను వేధించడంతో పాటు... శుక్రవారం వస్తే చాలు నిర్మాణాలు కూల్చివేసేవారని అన్నారు. భీమిలి చుట్టూ పక్కల ప్రాంతాల్లో 2 లక్షల గజాలను ఒక సామంత రాజు రిజిస్ట్రేషన్ చేయించారని, అందుకే ఆయనను ఇక్కడ నుంచి పంపేశారని తెలిపారు. ఉత్తరాంధ్రను వైసీపీ నేతలు దోచుకుంటున్నారని చిరంజీవీరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### జగన్ ప్రకటనలు చూసి జనం నవ్వుకుంటున్నారు : ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

ఉత్తరాంధ్ర ప్రజలకు కావాల్సింది అభివృద్ధే కానీ క్యాంప్ ఆఫీస్, రాజధాని కాదని, అభివృద్ధి జరగాలంటే ఆ ప్రాంతంలో రోడ్లు, విమానాశ్రయాలు, ఓడరేవులు, తక్కువ ధరకు నాణ్యమైన విద్యుత్ మంచినీటిపారుదల సదుపాయాలు, పరిశ్రమలు, ఐటీ విస్తరణకు సదుపాయాలు కావాలని... కానీ ప్రస్తుత వైసీపీ పాలనలో తక్కువ ధరకి విద్యుత్ అందించే బదులు తరచూ విద్యుత్ కోతలు విధించి పరిశ్రమలను రాష్ట్రం నుంచి తరిమేస్తున్నారని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.. జగన్ నాలుగున్నరేళ్ల పాలనలో ఎనిమిది సార్లు విద్యుత్ ధరలు పెంచి ప్రజలపై రూ.60 వేల కోట్ల భారం మోపారని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు దొడ్డిదారిన మద్దతు తెలుపుతున్న జగన్... గంగవరం పోర్టుని అదానికి కట్టబెట్టారని మండిపడ్డారు. విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ పురోగతి పై ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని, జగన్ విశాఖకు రాజధానిని తరలిస్తామని చెబుతుంటే ప్రజలు నవ్వు కుంటున్నారని అన్నారు.

చంద్రబాబు పాలనలో ఉత్తరాంధ్రలో సాగునీటి పారుదల ప్రాజెక్టులపై 1,590 కోట్లు ఖర్చుపెడితే, ప్రస్తుతం జగన్రెడ్డి కాలంలో కేవలం 498 కోట్లే ఖర్చు చేసెను. ఉత్తరాంధ్రలో సృజల స్రవంతి ప్రాజెక్టుని శ్రీకాకుళంలో నాగావళి, 'వంశధార', బహుదా నదుల అనుసంధానాన్ని విస్మరించెను. విశాఖపట్నానికి రావాల్సిన రైల్వేజోన్, మెట్రో రైల్ ప్రాజెక్టుల మాటే లేదు. ఘనచరిత్ర కలిగిన ఆంధ్ర విశ్వవిద్యాలయం రాజకీయాలకు నెలవై, వైసీపీ పార్టీ కార్యక్రమాలకు కేంద్రంగా మారింది. రిజిస్ట్రార్ నియామకంలో కూడా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించారు. జగన్మోహన్రెడ్డి ప్రతిక్షనాయడిగా ఉన్నప్పుడు యువతకు ఏపీపీఎస్సీ ద్వారా 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తామని వాగ్దానం చేసెను. కానీ ఒక్క డీఎస్సీ గానీ, గ్రూప్-2 గానీ నోటిఫికేషన్ లేకపోవడంతో వేల కుటుంబాలు అప్పులపాలై నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్నారు.

# దళితుల పాలిట భస్మాసుర హస్తం జగన్

- ఓట్లేసి గెలిపించిన దళితులపైనే ఎందుకీ దుర్మార్గాలని సీఎంను ప్రశ్నించిన వర్ల రామయ్య
- దళిత యువకుడిని చంపి. శవాన్ని డోర్ డెలివరీ చేసిన సొంతపార్టీ ఎమ్మెల్సీని ముఖ్యమంత్రి పక్కన కూర్చోబెట్టుకోవడం ఏమిటి?
- వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుని సస్పెండ్ చేయడం కంటితుడుపు చర్యేనా?
- జగన్మోహన్ రెడ్డిని దించేసేందుకు దళితజాతి మొత్తం ఒకేమాటపై నిలవాలి

అమరావతి: దళితుల ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి, అధికారపీఠం ఎక్కగానే, వాస్తవం మరిచి తన భస్మాసుర హస్తాన్ని అదే దళిత వర్గాలపై పెట్టి, వారిని అధఃపాతాళానికి తొక్కడం శోచనీయమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు.

మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ... దళిత వర్గాలకు చెందిన నాయకుడిగా, ఆయా వర్గాలపై ముఖ్యమంత్రి అనుసరిస్తున్న తీరుని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జగన్మోహన్ రెడ్డి అట్టడుగు వర్గాలను తొక్కేసే మనువాదాన్ని ఎందుకు విడనాడ లేకపోతున్నారు? జగన్మోహన్ రెడ్డి ఒక రాజకీయ పార్టీకి అధ్యక్షుడేనా? అధికార పార్టీకి చెందిన ఒక ఎమ్మెల్సీ తనవద్ద పనిచేసే దళిత డ్రైవర్ని వ్యక్తిగత కారణాలతో చంపేసి, అతని శవాన్ని నేరుగా అతని ఇంటివద్దే పడేసి, మృతుడి భార్యను బెదిరించిన అహంకారి. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు ఒక దుర్మార్గుడు. జరిగిన దారుణంపై దళితవర్గాలు గొడవ చేయగా.. ముఖ్యమంత్రి ఎప్పటికో అతన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. మరి సస్పెండ్ అయిన వ్యక్తిని మరలా పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించడం, ముఖ్యమంత్రే అతన్ని పక్కన కూర్చోబెట్టుకోవడం ఏమిటి? అలా చేయడానికి ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న జగన్మోహన్ రెడ్డికి సిగ్గు అనిపించడంలేదా? సామర్లకోటలో జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి పక్కనే అనంతబాబు కూర్చోవడం ఏమిటి? ముఖ్యమంత్రికి షేక్ హ్యాండ్ ఇవ్వడం ఏమిటి? ఇదంతా చూస్తే కేవలం దళితుల కంటితుడుపు కోసం జగన్ రెడ్డి అతన్ని తూతూమంత్రంగా సస్పెండ్ చేశారని అర్థమవుతోందని వర్ల విమర్శించారు. దళితులు ఏం పాపం చేశారని అధికారంలోకి వచ్చినప్పటినుంచీ జగన్మోహన్ రెడ్డి వారినే లక్ష్యంగా చేసుకున్నాడు? ప్రముఖ దళితవైద్యుడైన డాక్టర్ సుధాకర్ మరణానికి జగన్మోహన్ రెడ్డి కారణం కాదా? ఒక మంచి డాక్టర్ ఉసురుపోసుకున్నది ఆయన కాదా? దళితవాడలో నుంచి వందలాది ఇసుకలారీలు వెళ్లడం వల్ల తమ వాడ పాడైపోతుందని, రోడ్లు దెబ్బతింటున్నాయని ప్రశ్నించిన పాపానికి దళిత యువకుడైన వరప్రసాద్ కు పోలీస్ స్టేషన్లోనే గుండు కొట్టిస్తారా? ఇదెక్కడి న్యాయం? దళితుడికి పోలీస్ స్టేషన్లో శిరోముండనం చేయడం ఏమిటని రాష్ట్రపతి కార్యాలయం ప్రశ్నిస్తే, సమాధానం ఇవ్వరా? ఇదేమీ పాలన అని ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నాం? దళితయువతిని నలుగురు యువకులు బంధించి నాలుగురోజులు అత్యాచారం చేసి, చివరకు ఆమెను పోలీస్ స్టేషన్ ముందే పడేసి వెళ్లిపోతే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోరా? జరిగిన ఘటనకు వాస్తవానికి వైసీపీ ప్రభుత్వం సిగ్గుతో చచ్చిపోవాలి. కానీ జరిగింది ఏమిటి.. అత్యాచారం చేసిన వారిపై ఎలాంటి చర్యలు లేవు? అంటే జగన్మోహన్ రెడ్డి అరాచకాలకు, దళితులు కీలుబొమ్మలా? చీరాలలో మాస్క్ పెట్టుకోలేదని దళిత యువకుడు కిరణ్ కుమార్ ను కొట్టి చంపారు. అంత దారుణానికి పాల్పడిన సబ్ ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండ్ చేసినట్టే చేసిర మరలా ఉద్యోగం ఇవ్వడం ఏమిటి? కల్తీ మద్యం ఎక్కువ ధరకు అమ్ముతున్నారని, పెంచిన ధరలపై ప్రశ్నించిన ఓంప్రతాప్ అనే దళిత యువకుడిని చంపేస్తారా? ముఖ్యమంత్రిపై ఒక మాట తూలినంత మాత్రాన అతన్ని చంపేస్తారా? ఓం ప్రతాప్ కాల్ డేటా ఇంతవరకు బయటపెట్టలేదు. పులివెందుల నియోజకవర్గంలో దళితమహిళ నాగమ్మను ముఖ్యమంత్రికి తెలిసినవారే అత్యాచారం చేసి, చంపేస్తే ఏం చర్యలు తీసుకోరా? అంత దుర్మార్గానికి పాల్పడిన వారికి శిక్షలు పడేలా చేయరా? పరిస్థితులు ఇలా ఉంటే దళితులు రాష్ట్రంలో ఉండాలా.. వెళ్లిపోవాలా? పశువైద్యుడైన దళితుడు డాక్టర్ అచ్చెన్నను అవమానించి.. వేధించిన ఈ ప్రభుత్వాన్ని ఏమనాలి? దళిత అధికారి పిలిస్తే అతని కిందిస్థాయి సిబ్బంది స్పందించరా? అందుకే చెబుతున్నాం.. జగన్మోహన్‌రెడ్డిది అందరినీ సమానంగా చూడాలనే వ్యక్తిత్వం కాదు. రాష్ట్రంలోని దళితులు తమకు జరిగే అవమానాలు, ఎదురవుతున్న అన్యాయాలను ఎవరికి చెప్పుకోవాలి? పోలీస్ వ్యవస్థ కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి నేతృత్వంలో జీహుజూర్ వ్యవస్థగా మారిందని వర్ల ఆరోపించారు.



జగన్మోహన్ రెడ్డి ముమ్మాటికీ దళిత వ్యతిరేకే. దళితుల అభ్యున్నతి చూసి జగన్మోహన్ రెడ్డికి కన్ను కుడుతోంది. దళితులు బాగుంటే, సంతోషంగా ఉంటే ముఖ్యమంత్రి చూసి తట్టుకోలేరు. కాదని వైసీపీలోని దళిత నాయకులు చెప్పగలరా? ముఖ్యమంత్రిని నేరుగా కలిసి మాట్లాడే ధైర్యం వైసీపీలోని దళిత నేతలకు ఉందా? ఈ ప్రభుత్వం దళిత వ్యతిరేక ప్రభుత్వం. ఇదంతా గమనించాక దళిత జాతి మొత్తం ఒకేమాటపై నిలవాలి. మనందరికీ జ్ఞానోదయం కలగాలి.. మనందరం ఒక సంకల్పం చేసుకోవాలి. జగన్మోహన్ రెడ్డి లాంటి వ్యక్తి మరలా అధికారంలోకి రావడానికి వీల్లేదనే ఆలోచనపై దళితజాతి నడవాలి. మన ఉన్నతిని ఆకాంక్షించే వారికోసం దళితజాతి పనిచేయాలి. మనల్ని తొక్కిపడేయాలని చూస్తున్న జగన్మోహన్ రెడ్డిని అధికారపీఠం నుంచి తొలగించేవరకు దళితజాతి జాగరూకతతో ఉండాలని రామయ్య సూచించారు.

చైతన్యరథం

# దళితుడ్ని హత్య చేసిన వ్యక్తికి రెడ్ కార్పెట్ వేస్తారా?






(మొదటి పేజీ తరువాయి)

మాజీమంత్రి నక్కా ఆనందబాబు మండిపడ్డారు. తొలుత జగన్ డైరెక్షన్లో అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేశారని.. టీడీపీ ఆందోళన చేయడం మొదలుపెట్టాక అనంతబాబును విచారించారని గుర్తు చేశారు. డ్రైవర్ హత్య కేసులో అనంతబాబు ఒక్కరే కాదని..ఇంకా ఎంతమంది ఉన్నారో వారిపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళిత యువకుడు సుబ్రహ్మణ్యంను వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దారుణంగా చంపి సాక్షాధారాలు లేకుండా చేశారని ఆనంద్ బాబు ధ్వజమెత్తారు. అలాంటి వ్యక్తికి బెయిలుపై అభ్యంతరాలు చెప్పకుండా ప్రభుత్వం పూర్తిగా సహకరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతబాబు అకృత్యాలు రంపచోడవరం నియోజకవర్గంలో తాను స్వయంగా చూశానన్నారు. మన్యంలో గంజాయి సరఫరాకు అనంతబాబు ప్రధాన సూత్రధారి అని దుయ్యబట్టారు. దళితుడ్ని హత్య చేసిన వ్యక్తికి రెడ్ కార్పెట్ ఎవరైనా వేస్తారా అని ప్రశ్నించారు. అంతే కాకుండా సీఎం నిర్వహించిన వైసీపీ విస్తృతస్థాయి సమావేశానికి అనంతబాబు హాజరయ్యారంటే ఈ ప్రభుత్వం హంతకుల పట్ల ఎలా వ్యవహరిస్తుందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. మాట్లాడితే దళితుల మేనమామ అని చెప్పుకునే జగన్..అదే దళితుడిని చంపిన హంతకుడు అనంతబాబుతో చెట్టాపట్టాలు వేసుకొని తిరుగుతున్నారని మండిపడ్డారు.

### దళిత సమాజానికి సవాల్ విసిరిన అనంతబాబు : మాజీ మంత్రి జవహర్

ఒక హంతకుడు సభ నిర్వహించడం దేశ చరిత్రలో రంపచోడవరంలోనే జరిగిందని టీడీపీ నేత, మాజీ మంత్రి జవహర్ అన్నారు. అనంతబాబు దళిత సమాజానికి సవాల్ విసిరారని ఆగ్రహించారు. వైసీపీ ప్రభుత్వంలో దళితులపై జరిగిన దాడులను అన్ని పక్షాలు కలిసి ఎదుర్కొందామని పిలుపునిచ్చారు. జగన్ తల్లి బైబిల్ పట్టుకొంటే వీరు నిజంగానే క్రైస్తవులు అని నమ్మాం కానీ, వీరు క్రైస్తవులు కారు.. అలాగని హిందువూ కాదని అన్నారు. వెంకటేశ్వర స్వామికి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా సీఎం దంపతులు కలిసి పట్టు వస్త్రాలు సమర్పించలేదని అన్నారు. వైసీపీ పాలనలో దళితులకు జరిగిన అన్యాయంపై తీవ్రంగా పోరాడాల్సి ఉందని పిలుపునిచ్చారు. సుబ్రహ్మణ్యం తల్లిదండ్రుల పరిస్థితి దయనీయంగా మారిందని, వారికి టీడీపీ అండగా ఉంటుందన్నారు.

### జగన్ పాలనలో ఎస్సీ కార్పొరేషన్ పూర్తిగా నిర్వీర్యం : మాజీ మంత్రి కోండ్రు మురళి

వైసీపీ ప్రభుత్వంలో ఇప్పటి వరకు 1600 మంది ఎస్సీలపై కేసులు పెట్టారని టీడీపీ నేత, మాజీమంత్రి కోండ్రు మురళి విమర్శించారు. ఎస్సీలపైనే అట్రాసిటీ కేసులు కూడా పెట్టిన వ్యక్తి జగన్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు ఎలా అన్యాయం జరిగిందో ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. 107 జీవోతో ఎస్సీ పిల్లలు చదువుకునే అవకాశం కోల్పోయారని, అంతే కాకుండా ఎస్సీ కార్పొరేషన్ పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించితేనే మనకు మనుగడ అని అన్నారు.

### భద్రత లేకుండా అనంతబాబును రోడ్డుపై తిరగమనండి: మహాసేన రాజేశ్

జగన్ కంటే మనమే గొప్ప నిజాయితీగా బతుకుతున్నామని మహాసేన రాజేశ్ అన్నారు. కాకినాడ, సామర్లకోట, రౌతులపూడి.. ఇలా అన్ని ప్రాంతాల్లో హత్యలకు గురైన దళితుల్ని చంపింది వైసీపీ నాయకులేనని ఆరోపించారు. అంతే కాకుండా కిరాతకంగా హత్య చేసిన అనంతబాబుని తప్పించింది వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డేనని అన్నారు. అనంతబాబుని సీఎం, పోలీసులు అండ లేకుండా రోడ్డుపై తిరగమనండి చూద్దామని సవాల్ విసిరారు. సామర్లకోటలో సభ పెట్టించాలని లోకేష్ ను కోరతామని ఆ సభలో మా సత్తా చాటుతామని రాజేశ్ అన్నారు.

### చంద్రబాబు సతీమణి గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోండి : మోకి ఆనందసార్

చంపే సంస్కృతి వంశపారంపర్యంగా సీఎం జగన్ కుటుంబానికి ఉందని టీడీపీ అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్ ఆరోపించారు. చంద్రబాబును చంపితే ఆయన సతీమణి భువనేశ్వరే చంపాలని డిప్యూటీ సీఎం నారాయణస్వామి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. జగన్‌ను ఆయన సతీమణి భారతిరెడ్డి చంపకుండా వైసీపీ నాయకులు కాపాడుకోవాలని హెచ్చరించారు. రాజకీయాల కోసం సొంత బాబాయిని హత్య చేసిన చరిత్ర జగన్‌ది అని ఆరోపించారు. ఇక మీదట చంద్రబాబు సతీమణి గురించి మాట్లాడే సమయంలో జాగ్రత్త వహించి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కో వలసి ఉంటుందని హెచ్చరించారు.






## డిప్యూటీ సీఎం.. నోరు అదుపులో పెట్టుకో!

### పెద్దిరెడ్డి పెంపుడు కుక్క అంటూ నారాయణస్వామిపై టీడీపీ ఎమ్మెల్యే డోలా ఆగ్రహం

అమరావతి: అవినీతికి దత్తపుత్రుడు జగన్ రెడ్డి పంచన చేరి, మంత్రి పెద్దిరెడ్డి దగ్గర పెంపుడు కుక్కలా పడిఉండే డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి చంద్రబాబు కుటుంబంపై నోరెత్తే అర్హత లేదని టీడీపీ కొండెపి ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయ స్వామి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నారాయణ స్వామి పిచ్చి చేష్టలకు, పిచ్చి వాగుడుకి దళిత జాతి సిగ్గు పడుతోందని సోమవారం ఒక ప్రకటనలో డోలా విమర్శించారు. పేరుకే డిప్యూటీ సీఎం పదవి వెలగబెడుతూ, అధికారం మొత్తం మంత్రి పెద్దిరెడ్డి చేతుల్లో పెట్టి చేవచచ్చి చేతులు ముడుచుకున్న కూర్చున్న నారాయణస్వామి కూడా చంద్రబాబు కుటుంబాన్ని విమర్శించడం హేయం. నీ లాంటి నీతిమాలిన, బుద్ధిలేని వ్యక్తి వలన దళితుల ఆత్మ గౌరవం దెబ్బతింటోంది. కరోనా రావడానికి కారణం ముస్లింలే అని ఆ జాతిని అవమానించావు. జగన్ రెడ్డి, పెద్దిరెడ్డి సభల్లో కనీసం కుర్చీ మీద కూర్చునే ధైర్యం లేని నీ లాంటి వాళ్లు



చంద్రబాబు కుటుంబ సభ్యులపై మాట్లాడటం సిగ్గుచేటు. నువ్వు మంత్రివా.. కంత్రివా .. లేదా పెద్దిరెడ్డి బంట్రోతువా అని దళిత సంఘాలు నిలదీస్తున్నాయి. కుటుంబ సభ్యులను వాడుకొని రాజకీయం చేసే నీచ చరిత్ర నీ జగన్ రెడ్డిదే అని తెలుసుకో. జగన్ రెడ్డి 16 నెలల పాటు జైల్లో ఉన్నప్పుడు చెల్లిని, తల్లిని వాడుకొని రాజకీయ లబ్ధి పొందాడు? నేడు అదే తల్లిని, చెల్లిని ఇంటి నుంచి గెంటివేసింది జగన్ రెడ్డి కాదా? సొంత బాబాయ్ ను చంపి, మరో చెల్లిని రోడ్డు పాలు చేసింది జగన్ రెడ్డి కాదా? కోడి కత్తి కేసును అడ్డం పెట్టుకొని రాజకీయ లబ్ధి పొందాక ముద్దాయిని ముప్పు తిప్పలు పెడుతున్నది జగన్ రెడ్డి కాదా? తండ్రి శవాన్ని అడ్డం పెట్టుకొని సంతకాలు సేకరించి ముఖ్యమంత్రి కావాలని ప్రయత్నించిన నీచ సంస్కృతి జగన్ రెడ్డిది కాదా? హత్యా రాజకీయాలు, ఆడవాళ్లను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడాలు, కుటుంబ సభ్యులను హత్యలు చేయించడాలు, తండ్రి శవాన్ని అడ్డం పెట్టుకొని సంతకాలు సేకరించడాలు వంటివి జగన్ రెడ్డికి తప్ప మరెవ్వరికి తెలియవు.

మద్యం శాఖా మంత్రిగా ఉన్న నారాయణ స్వామి నాసిరకం మద్యం అమ్మిస్తూ ప్రజల ప్రాణాలు హరించి మహిళల మంగల్యాలను తెంచే పనిలో నిమగ్నమయ్యారు. మద్య నిషేదం చేస్తేనే రాబోయే ఎన్నికల్లో ఓట్లు అడుగుతామని చెప్పిన మీరు ఇప్పుడు ఏ మొఖం పెట్టుకొని ఎన్నికల్లోకి వెళతారని డోలా ప్రశ్నించారు.

### విశాఖ రాజధాని ముసుగులో ఉత్తరాంధ్ర గిరిజన సంపదను..

## దోచుకునేందుకు జగన్‌రెడ్డి కుట్ర: ధారు నాయక్

అమరావతి: సీఎంగా జగన్‌రెడ్డి పదవి చేపట్టి 52 నెలలు గడుస్తున్నా గిరిజనులకు ఆయన చేసింది సున్నా అంటూ.. గిరిజన సంక్షేమంపై జగన్‌రెడ్డికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ధారునాయక్ వైకాపా ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. విశాఖ రాజధాని పేరుతో ఉత్తరాంధ్ర గిరిజన సంపదను దోచుకోవాలనినేది జగన్ కుట్ర అని ధారు నాయక్ సోమవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. విశాఖకు రాజధాని తరలించి ఉత్తరాంధ్రలో ఉన్న గిరిజన సంపదను జగన్ రెడ్డి తన బినామీల ద్వారా కొల్లగొట్టాలని చూస్తున్నారు. అందుకే రాజధానిని విశాఖకు తరలించాలని జగన్‌రెడ్డి ఉవ్విళ్లూరుతున్నాడు. ఇప్పటి వరకు మైదాన ప్రాంతాన్ని కొల్లగొట్టిన జగన్‌రెడ్డి ఇకపై ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన సంపదను దోచుకోవాలని ప్రణాళిక సిద్ధం చేశాడు. అందుకే వేలాది ఎకరాల గిరిజన భూములను పంప్డ్ హైడ్రో పవర్ ప్రాజెక్టుల పేరుతో ఇప్పటికే తన బినామీలకు పంచిపెట్టాడు. ఏజెన్సీ కొండప్రాంతాల కోసం 108 అంబులెన్సుల పేరుతో లక్షలాది రూపాయలు దోచుకున్నారు. ఫీడర్ అంబులెన్సులు ఉన్నా ఏజెన్సీ ప్రాంత గ్రామాలకు రోడ్లు వేయకపోవడంతో నిండు గర్భిణులను డోలీలలో



ఆసుపత్రులకు తీసుకెళ్లే దారుణ పరిస్థితులు వైకాపా ప్రభుత్వంలో ఎక్కువయ్యాయి. ఏజెన్సీ ప్రాంతాలను గంజాయి హబ్‌గా మార్చి గిరిజన యువత భవితను దెబ్బతీస్తున్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా జగన్‌రెడ్డి ప్రభుత్వం గిరిజనుల అస్థిత్వంపైనే దెబ్బగొడుతోంది. ఏజెన్సీ ప్రాంతాల పరిధిని తగ్గించే కుట్ర రాష్ట్రంలో జరుగుతోంది. గిరిజన ప్రాంతాలను ఎందుకు తగ్గించారని ఇటీవల హైకోర్టు సైతం జగన్ రెడ్డి ప్రభుత్వానికి మొట్టికాయలు వేసింది. 1/70 లాంటి చట్టాలను జగన్ రెడ్డి ప్రభుత్వం తుంగలో తొక్కుతోందని ధారు నాయక్ విమర్శించారు.

# చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ

## టీడీపీ నేతల సైకిల్ ర్యాలీలతో 34వ రోజూ కొనసాగిన నిరసనలు




అమరావతి చైతన్యరథం: టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ పార్టీ శ్రేణుల నిరసనలు 34వ రోజూ కొనసాగాయి. టీపీ విభాగం తరుపున పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రాల్లో చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరికి మద్దతు గా సైకిల్ ర్యాలీలు నిర్వహించారు. మచిలీపట్నంలో సైకిల్ యాత్రను చేపట్టిన మాజీ మంత్రి కొల్లు రవీంద్రను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చంద్రబాబుకు త్వరగా బెయిల్ రావాలని కోరుకుంటూ ప్రొద్దుటూరు ఇంఛార్జ్ డాక్టర్ జీవీ ప్రవీణ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో స్థానిక శివాలయంలో పూజలు నిర్వహించి 108 టెంకాయలు కొట్టారు. కాకినాడ జిల్లా టీడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ తలపెట్టిన తొమ్మిది రోజుల నవగ్రహ శాంతి హెూమం లో భాగంగా నాలుగో రోజు జగ్గంపేట నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములకొండ జోగారావు అశ్విని దంపతులు పీట లపై కూర్చుని హెూమం నిర్వహించారు. మదనపల్లిలో చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ దొమ్మలపాటి ఆధ్వర్యంలో దొమ్మలపాటి రమేష్ దర్గా నందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చంద్రబాబు నాయుడు గారి అరెస్టుకు నిరసనగా ఉంగుటూరు నియోజకవర్గంలో రిలే నిరహార దీక్షలు చేపట్టారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కరపత్రాలను పంపిణీ చేశారు. తణుకు మాజీ ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో బాబుతో నేను రిలే నిరాహార దీక్ష చేపట్టారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు వారికి సంఘీభావం తెలియజేశారు. సత్తెనపల్లి నియోజకవర్గ ఇంఛార్జ్ కన్నా లక్ష్మీనారాయణ నేతృత్వంలో పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అర్థ నగ్న ప్రదర్శన నిర్వహించారు. పుట్టపర్తి నియోజకవర్గం అమడగూరులో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అధ్వర్యంలో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. మంత్రాలయం నియోజకవర్గం ఇంఛార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో చంద్రబాబు త్వరగా విడుదల కావాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబుకు మద్దతుగా పల్నాడు జిల్లా కోటప్పకొండపై టీడీపీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముమ్మిడివరం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాట్ల బుచ్చిబాబు సైకిల్ ర్యాలీ చేపట్టారు.















చైతన్యరథం పత్రికకు ఆదివారం శెలవు రోజు కావడంతో... న్యాయానికి సంకెళ్లు నిరసన కార్యక్రమానికి సంబంధించిన ప్రధానమైన ఫోటోలు ప్రత్యేకంగా ప్రచురించడమైంది


రాజమహేంద్రవరంలో నిరసన తెలుపుతున్న నారా భూవనేశ్వరీ, నందమూరి రామకృష్ణ, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, చినరాజప్ప


హైదరాబాద్‌లోని నివాసంలో సంకెళ్లు వేసుకుని నిరసన తెలుపుతున్న నారా లోకేష్, నారా బ్రహ్మణీ


ఢిల్లీలో సంకెళ్లతో నిరసన తెలుపుతున్న రఘురామకృష్ణమరాజు


విశాఖలో చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలుపుతున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, విశాఖ పార్టీ నేతలు


గుంటూరులో తెలుగుయువత ఆధ్వర్యంలో చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలుపుతున్న పార్టీ నేతలు


నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో చేతులకు సంకెళ్లతో నిరసన తెలుపుతున్న తెలుగు తమ్ముళ్లు






నేను సైతం బాబుకు మద్దతు అంటూ ఆస్పత్రి బెడ్‌పై నిరసన తెలుపుతున్న ఓ మహిళ


సౌదీ అరేబియాలో చేతులను తాళ్లతో బంధించి నిరసన తెలుపుతున్న కార్యకర్తలు


జర్మనీలో నిరసన తెలుపుతున్న ఎన్ ఆర్ ఐలు

చైతన్యరథం

# ఆంధ్రుల ఆస్తి, కీర్తి చంద్రబాబు!

చంద్రబాబును రక్షించుకోవాల్సిన భాధ్యత ఆంధ్రులదే. తమ భాధ్యతను నిర్వర్తించే క్రమంలో అత్యంత అప్రమత్తంగా వుండాలి. అందరి కోసం ఒక్కడు చంద్రబాబు. నేడు ఆ ఒక్కడి కోసం అందరూ నిలవడమే పరస్పర భాధ్యత.అనాడు విభజన గాయం మిగిల్చిన గందరగోళంలో కూడా ధైర్యం కోల్పోకుండా అయిదుకోట్ల ప్రజలకు చంద్రబాబు వెన్నంటే నిలిచారు. దిక్కు తోచక అనాధలా మిగిలిన అవశేషాంధ్రప్రదేశ్ ని అక్కున చేర్చుకొని పునాదులు సైతం నేలమట్టమైన నవ్యాంధ్రా నిర్మాణానికి నడుంకట్టి నిలిపిన నాయకుడు చంద్రబాబు. అన్నీ వ్యవస్థలను పునాదుల నుండి పునర్నిర్మించ వలసిన పరిస్థితులలో ఆ మహానిర్మాణానికి పునాది రాయి అయ్యారు చంద్రబాబు.అందరి పునాది కోసం పునాది రాయి అయి ఒక్కడు గా నిలిచిన నాయకుడిని కక్షల రాజకీయం జైలులో ధందించింది. ఆధునిక భారత దేశపు గొప్ప క్రాంత దర్శుల్లో ఒకరు, గొప్ప క్రియా శీలిగా, ప్రగతి సాధకునిగా, ప్రేరణ శక్తిగా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన మహా నాయకుడు చంద్రబాబు తప్పు చేయకపోయినా కుట్ర పన్ని 40 రోజులుగా జైలులో ధందించి వేధిస్తున్నారు. బలహీనలతో తలదించి ఎరుగరు,ఎవరి కాళ్ళ మీద పడి మొక్కి ఎరుగడు, ఆత్మగౌరవం కోసం ఎదురొడ్డి నిలిచాడు, రాష్ట్ర విభజనతో రోడ్డున పడ్డ తెలుగుజాతికి మళ్ళీ పూర్వ వైభవం తెచ్చేందుకు అహో రాత్రులు కష్టపడ్డారు. అందరి కోసం ఒక్కడై అహర్నిశలు చెమటోడ్చిన నాయకుడు చంద్రబాబు. ఆంధ్రాభ్యుదయం కోరి అవమానాలు భరిస్తున్నాడు. చరిత్రలో చారిత్రక అవసరాలు తీర్చే అద్భుత వ్యక్తులు యుగానికి ఒక్కరే వుంటారు. అటువంటి వారిలో చంద్రబాబు ఒకరు.ఆయన దార్శనికత అందరికీ అదర్శనీయం.ఆయన పోరాటం అసిధారావ్రతం, ఆయన శ్రమ అమేయం,ఆయన సహనం అనిర్వచనీయం, ఆయన పట్టుదల అపూర్వం, ఆయన నాయకత్వం అత్యంతావశ్యకం. పరిపాలన అంటే కేవలం ప్రజలకు తాయిలాలు పంచడం, బటన్లు నొక్కడం కాదని, వారికి బతుకు మార్గం చూపాలని చంద్రబాబు మనసా, వాచా, కర్మణా నమ్ముతారు, చేస్తారు. ప్రజలకు చేపలు పట్టి ఇవ్వడం కాదు, చెపలు పట్టడం నేర్పిస్తే వారు బతకడమే కాకుండా,రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తారు అనేది చంద్రబాబు సిద్ధాంతం.

పదవి అంటే అధికారం, అధికారం తెచ్చి పెట్టె అహంకారం,అహంతో వచ్చే తలబిరుసు కాదని,పదవి అంటే భాధ్యత,మరింత వినయంతో కూడిన కర్తవ్య పాలన అని నమ్మే, చెప్పే, ఆచరించే నాయకులు ఎవరు వున్నారు? ప్రజలే ముందు, ప్రజలే ముఖ్యం అని అధికారులకు పిలుపు ఇచ్చేవారు ఎవరున్నారు? పాలనలో నియమ నిభంధనలు గురించి చెప్పే నాయకులే గాని, పాలనలో మానవీయత మరవొద్దని చెప్పిన ఆదర్శనేత ఎవరు? చంద్రబాబు తప్ప! ఇనుప కండరాలూ, ఉక్కు నరాలూ, వజ్ర సంకల్పం వున్న వంద మంది యువకుల్ని నాకు ఇస్తే ఈ దేశ గతినే మార్చేస్తాను అన్నారు స్వామి వివేకానంద.నెత్తురు మండే, శక్తులు నిండే అటువంటి యువతారాన్ని తయారు చెయ్యడానికే చంద్రబాబు రూపొందించారు నైపుణ్య రధాన్ని. యువతను శక్తి వంతులుగా తీర్చి దిద్దెందుకు చంద్రబాబు ప్రభుత్వం నైపుణ్య రథం ప్రాజెక్టు రథం ప్రాజెక్టు చేపట్టింది. మానవ వనరుల్లో సంపద్వంతమైన రాష్ట్రానికి మరింత బలం యువత. జనాభాలో మూడో వంతుపైగా వున్న యువత బాబు వస్తే జాబు వస్తుందన్న నమ్మకాన్ని నిలబెడుతూ, రాష్ట్రాన్ని ఉద్యోగాంధ్ర చెసేందుకు యువనామ శకానికి శ్రీకారం చుట్టి వినూత్నంగా నైపుణ్యాభివృద్ది కేంద్రాలను ఏర్పాటు చేశారు చంద్రబాబు. యువత శ్రేయస్సు కోసం నిరంతర ఆలోచనలతో వినూత్న ప్రణాళికలను రచించడంలో ఆయనకు ఆయనే సాటి అని నిరూపించుకొన్న కార్యదక్షుడు చంద్రబాబు. ప్రతి ఏటా తన ఆస్తులను,కుటుంభ ఆస్తులను బహిరంగంగా వెల్లడిస్తూ రాజకీయ రంగంలో గొప్ప మార్పునకు శ్రీకారం చుట్టి ప్రజా జీవితంలో ఉన్నత విలువలకు పట్టం కట్టారు చంద్రబాబు.

అటువంటి చంద్రబాబును ఏతప్పూ చేయకపోయినా అక్రమంగా అన్యాయం అరెస్టు చేశారు. నేను ఏ తప్పు చేయలేదు స్కిల్ని అభివృద్ది చేశాను తప్పు చేసినట్లు ఆధారాలు వుంటే చూపండి అంటూ న్యాయాన్నే నెలదీస్తున్న ఇండియాలో ఏకైక నాయకుడు చంద్రబాబు. ఆయన రాష్ట్ర సంపదకు సంరక్షకుడిగా ఉన్నారు తప్ప, రాష్ట్ర సంపదను దోపిడి చేయలేదు, చెయ్యనివ్వ లేదు. అందుకే ఆయన నిజాయితీని గుర్తించి ఆయన అరెస్టును నిరసిస్తూ ప్రజలు ప్రపంచవ్యాప్తంగా రోడ్ల మీదకు వస్తున్నారు. ఆయన ఏ తప్పు చేయలేదని, చెయ్యరని కక్ష సాధించడం కోసం జైలులో పెట్టారని పెద్ద ఎత్తున ప్రజలు దీక్షలు,ర్యాలీలు,పూజలు చేస్తున్నారు. సత్యమేవ జయతే కార్యక్రమాలకు ప్రజలు పెద్ద ఎత్తున మద్దతుగా నిలుస్తున్నారు.40 రోజులు అవుతున్నా చంద్రబాబు తప్పు చేసినట్లు చిన్న ఆధారం చూపించలేక పోయింది దర్యాప్తు సంస్థ సిఐడి. చంద్రబాబు అవినీతి చేశారని అరెస్టు చేయలేదు. ఆయన ప్రజల్లోకి వెళ్లకుండా, జగన్ అవినీతిని, అసమర్థ, అరాచక పరిపాలనను ప్రజల్లోకి తీసుకువెళ్తున్నందుకు భయపడి అరెస్టు చేశారు. కనీసం అరెస్టు చేసినప్పుడు ఏ ఆధారాలు చూపించలేదు. నెల రోజులు తర్వాత పార్టీకి వచ్చిన విరాళాలను అవినీతి డబ్బుగా చూపిస్తున్నారు దుర్మార్గులు. అన్నీ పార్టీలకు విరాళాలు వచ్చినట్లే, తెలుగుదేశం పార్టీకి విరాళాలు వచ్చాయి. విరాళంగా వచ్చిన డబ్బును అవినీతి డబ్బులుగా చూపిస్తున్నారు. పనికి మాలిన సిఐడి అధికారులు. మరి అన్ని పార్టీల అధ్యక్షులను ఎందుకు అరెస్టు చేయ్యలేదు? వ్యవస్థలను మేనేజ్ చేసి కేసులు మీద కేసులు పెడుతూ చంద్రబాబును ఎక్కువకాలం జైలులో వుంచి ఆయన ఆరోగ్యాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారు. హరగోపాల్ వంటి మేధావులు కూడా చంద్రబాబు అరెస్టు దుర్మార్గమని ఖండించారు. అన్యాయంగా, అక్రమంగా చంద్రబాబుని అరెస్టు చేసిన సైకో మనస్తత్వం మీద దేశమంతా చర్చ జరుగుతుంది.

రాజకీయ ప్రతీకారంతో చంద్రబాబును ఇరికించి నేరాన్ని నిరూపించే ఒక్క ఆధారం ప్రభుత్వం చూపలేక పోయింది. స్కిల్ డెవలప్ కేసులో తాడు బొంగరం లేని, ఆధారాలతో సంభంధం లేకుండా వున్నపళంగా చంద్రబాబుని అరెస్టు చేసారు. పగతో పొరలు కమ్మిన జగన్ కళ్ళల్లో వికృతానందం చూడటానికి సిఐడి బరితెగించి వ్యవహరించింది.చంద్రబాబు అరెస్టు నిర్బంధం రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగమేనని న్యాయ వ్యవస్థకు సంబంధించిన ప్రముఖ పత్రిక ఇండియా లీగల్ పేర్కొన్నది. దేశంలో జరుగుతున్న రాజకీయ కక్ష సాధింపు చర్యలకు, రాజకీయ కుతంత్రాలకు, కుట్రలకు పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించుకుంటున్న విధానానికి ఇది నిదర్శనమని ప్రముఖ పత్రిక ఇండియా లీగల్ తెలిపింది. కావునా చంద్రబాబుపై కేసును సుప్రీంకోర్టు ఒక జాతీయ అంశంగా భావించి నిర్ణయించాల్సి ఉంటుందని కూడా వ్యాఖ్యానించింది. కావునా కల్పిత, ప్రేరేపిత స్కిల్ కేసు సీఐడీ పాత్ర ప్రశ్నార్థకంగా మారింది.సీమెన్స్ ప్రాజెక్టు పై కేసు నమోదు చేసి రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు సిఐడి ఒక్క చిన్న అధారము చూపలేక పోయింది.సీమెన్సు ప్రాజెక్టు నిధులు చంద్రబాబుకు చేరాయని అనడానికి తమ వద్ద ఆధారాలు లేవని సిఐడి రిపోర్టులో పేర్కొన్నారు. కావునా చంద్రబాబుపై కట్టుకథల ఆరోపణలను సీఐడీ రుజువు చేయాల్సి ఉంది. దీనిని బట్టి పూర్తి వాస్తవాలు బయటికి రావాలి అంటే చంద్రబాబుని అరెస్టు చేసిన సమయంలో సిఐడి అధికారుల ఫోన్ కాల్ లిస్ట్‌ను పరిశీలించ వలసి వున్నది. రాజకీయ కక్ష సాధింపు కోసం పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేశారు. తాను 45 ఏళ్లుగా నిస్వార్థంగా తెలుగు ప్రజలకు సేవ చేశానని, తెలుగు ప్రజల ప్రయోజనాల కోసం తన జీవితాన్ని పణంగా పెట్టేందుకు సిద్ధంగా ఉన్నానని చంద్రబాబు తన అరెస్టు తర్వాత చేసిన ట్వీట్‌ను ప్రముఖంగా ప్రస్తావించడం గమనార్హం. చంద్రబాబును అరెస్టు చేశాక ఆధారాల కోసం సీఐడీ ప్రయత్నించడం అత్యంత భాధ్యతా రాహిత్యం. చంద్రబాబును జైలుకు పంపి తాను ఖండ రాజకీయాదికారంతో వెలిగిపోవాలని జగన్ రెడ్డి కుట్ర పన్నారు.ప్రజాస్వామ్యంలో సుప్రీం అయిన ప్రజలు రాక్షస రాజకీయాలను సహించేది లేదని గట్టిగా వెలుగెంతనంత వరకు ఇటువంటి అరాచక పాలకుల ఆటలు సాగుతునే వుంటాయి.

## చంద్రబాబు కోసం అమెరికా దేవాలయాలలో ఎన్నారైల ప్రత్యేక ప్రార్ధనలు!



**- టీడీపీ, జనసేన నేతల పూజలు**



అమెరికా (చైతన్యరథం): చంద్రబాబు అక్రమ అరెస్టు ఖండిస్తూ ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. అనేక దేశాలలో ఉన్న ప్రవాసాంధ్రులు వివిధ పద్ధతులలో చంద్రబాబుకి సంఘీభావాన్ని తెలియజేస్తున్నారు. అక్రమ కేసులో అరెస్టు అయిన చంద్రబాబు సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజా క్షేత్రంలో ముందుకు రావాలని అమెరికాలో తెలుగు ఎన్ ఆర్ ఐలు పలు అలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు త్వరగా జైలు నుంచి విడుదల కావాలని, ఆయన ఆరోగ్యంగా ఉండాలని భగవంతుడిని వారంతా ప్రార్థించారు. తమకు సమీపంలో ఉన్న గుళ్లు, మసీదులు, చర్చిలలో పలువురు ఎన్నారైలు వందలాది సంఖ్యలో చంద్రబాబు కోసం ప్రత్యే ప్రార్థనలు నిర్వహించారు. ఈ తరహాలోనే ప్రపంచవ్యాప్తంగా ఉన్న టీడీపీ అభిమానులు, చంద్రబాబు అభిమానులు, జనసేన కార్యకర్తలు ఆయన కోసం ప్రార్థనలు చేసి ప్రజాస్వామ్యాన్ని, రాష్ట్ర భవిష్యత్తును కాపాడాలని ప్రార్థించారు. చంద్రబాబు నాయుడు పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకొని, తిరిగి రాష్ట్ర ప్రగతి కోసం ముఖ్యమంత్రిగా పాలనా నాయకత్వం వహించాలని, న్యాయస్థానాలు వేదికగా ఆయన చేస్తున్న ధర్మ పోరాటానికి దైవానుగ్రహం తోడవ్వాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తెలుగుదేశం, జనసేన అభిమానులు హాజరయ్యారు.

## కృష్ణా పశ్చిమ డెల్టాకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలం



**- రైతులతో కలిసి ఆందోళనకు దిగిన మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర**

**- గుంటూరులో నీటిపారుదల శాఖ ఎస్ఈ కార్యాలయాన్ని ముట్టడించిన రైతులు**

గుంటూరు (చైతన్యరథం): కృష్ణా పశ్చిమ డెల్టాకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందంటూ గుంటూరులోని నీటిపారుదల శాఖ ఎస్ఈ కార్యాలయాన్ని రైతులు ముట్టడించారు. పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అధ్వర్యంలో ఎస్ఈ కార్యాలయానికి వచ్చిన రైతులు అక్కడే బైఠాయించి ఆందోళనకు దిగారు. వ్యవసాయానికి సరిపడా సాగునీరు ఇవ్వని కారణంగా పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎండిన వరిపంటను తీసుకొచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పట్టిసీమ మోటర్లు పూర్తి స్థాయిలో ప్రారంభించి నీరు విడుదల చేస్తే పంటలను కాపాడవచ్చని తెలిపారు. అయితే చంద్రబాబుకు పేరొస్తుందనే కారణంతో అన్ని మోటర్లు ఆన్ చేయడం లేదని రైతులు విమర్శించారు. ఈ క్రమంలో కృష్ణా పశ్చిమ డెల్టాకు తక్షణమే నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సాగునీరు లేక వేల ఎకరాల్లోని పంట ఎండిపోతోంది. వైసీపీ ప్రభుత్వం రైతులను పట్టించుకునే పరిస్థితిస్థి లేకుండా పోయింది. అధికారులు వచ్చి సమాధానం చెప్పేవరకు ఆందోళన కొనసాగిస్తామని ధూళిపాళ్ళ నరేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటి ప్రవాహాల కొలతలపై డీఈని ప్రశ్నించిన నరేంద్ర... గతంలో వచ్చిన నీరు ఎంత ఏడాది వస్తున్నటువంటి నీటి ప్రవాహాల కొలతలు ఎంత అని ఆయన గట్టిగా ప్రశ్నించారు. ప్రస్తుతం పులిచింతల ప్రాజెక్టులో ఉన్న నీటి ప్రవాహాలు ఏ మేరకు ఉన్నాయి... ఆ నీటిని వినియోగించుకుంటే సాగునీటి ఇబ్బందులు తొలగే అవకాశం లేదా అని ధూళిపాళ్ళ ప్రశ్నించారు. పులిచింతల ప్రాజక్టులో నీరు 32 అడుగుల మేరకు ఉన్నాయని...అందులో 15 టీయంసీ నీటిని త్రాగు నిటి అవసరాలకోసం నిల్వచేశామని తెలిపారు. ఎగువ ప్రాంతాల నుంచి నీటి ప్రవాహాలు వచ్చే పరిస్థితి లేదని, ఉన్న నీటీ నుంచి 5 వేల క్యూసెక్కుల నీటిని పులిచింతల నుంచి మరియు పట్టిసీమ నుంచి 7080 క్యూసెక్కుల నీటిని విడుదల చేసేందు ప్రభుత్వం అమోదించిందని తెలిపారు. ఈ నీటిలో 55 శాతం నీరు కృష్ణా జిల్లాకు 45 శాతం గుంటూరు జిల్లాకు అందిచనున్నట్లు తెలిపారు. సాగు భూములలో పంట కళ్ళ ముందే పడిపోతుంది. పంటలు పూర్తిగా ఎండిపోయిన తర్వాత నీరు ఇచ్చి కూడా ఏమి ఉపయోగం అని ప్రశ్నించారు. ముందుగా పులిచింతలలో ఉన్న నీటిని పంటలను రక్షించేందుకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సరిగా స్పందించకపోతే ఈసారి ఉధృతంగా ఆందోళన చేస్తామని ధూళిపాళ్ళ నరేంద్ర, రైతులు హెచ్చరించారు.

చైతన్యరథం

# సత్యాన్ని సమాధి చేయవద్దు!

న్యాయం అంగట్లో సరుకుగా మారకూడదు. న్యాయం అమ్మకపు వస్తువుగా మారితే సంపన్నులు, అధికారపక్షం చేతిలో కీలుబొమ్మగా మారి సత్యాన్ని సమాధి చేస్తుంది. ప్రభుత్వ తప్పిదాలపై గళం విప్పితే పాలకపక్షాల బారి నుంచి ప్రజలను న్యాయస్థానాలు కాపాడాలి. కానీ న్యాయవ్యవస్థ పనితీరు అందుకు భిన్నంగా ఉంది. దురదృష్టవశాత్తు పాలకపక్షం చేతిలో పావుగా మారింది. విచారణలు వాయిదాలు పడుతున్నాయి. తీర్పులు రిజర్వ్‌లు చేస్తున్నారు. బెంచ్ హంటింగ్‌లు జరుగుతున్నాయి. బెయిళ్లు కొంతమందికే పరిమితమవుతున్నాయి. న్యాయస్థానాల్లో జరిగేవి, జరుగుతున్నవి, రానున్న తీర్పులు కొన్ని పత్రికలకు, ఛానళ్లకు ఎలా తెలుస్తున్నాయని ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. జగన్‌రెడ్డి తెలివితేటలను, శక్తియుక్తులను ప్రజల బతుకులు బాగుచేయడానికి వినియోగించాలి. కానీ అందుకు విరుద్ధంగా ప్రజల బతుకులు నాశనం చేయడానికి వాడుతున్నారు. చట్టం ముందు అందరూ సమానమనే సామెత పాతది. ఇప్పుడు చట్టం ముందు కొందరే సమానం. బడిత ఉన్నవాడిదే బర్రె. అధికారం, డబ్బు ఉన్నవాడిదే సర్వస్వం. విలువలకు వలువలు ఊడదీసి అన్యాయం, అధర్మం కరాళనృత్యం చేస్తుంటే సామాన్యులు విలవిలలాడుతున్నారు. న్యాయమూర్తులకు దురుద్దేశాలు ఆపాదించకూడదు. కానీ వ్యవస్థలో జరుగుతున్నటువంటి లోటుపాట్లు, లోపాలు సరిదిద్దుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసిన జగన్ రెడ్డి కంటే... న్యాయవ్యవస్థపైనే ప్రజలు ఎక్కువగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

న్యాయవ్యవస్థను కొంతమంది నియంత్రిస్తున్నారనే భావన ప్రజానీకంలో బలంగా ఉంది. రాజ్యాన్ని నేరస్థులు ఏలుతున్నారంటే ఆ రాజ్యంలోని మేధావులు స్వార్థపరులైనా అయి ఉండాలి, లేదా పిరికిపందలైనా అయి ఉండాలి. మన రాజ్యాంగంలో అందరికీ సమానమైన స్వేచ్ఛ, హక్కులు ఉండాలని లిఖించుకున్నాం. అది నూటికి నూరు శాతం ఆచరణలో సాధ్యం కాకపోవచ్చు... కానీ కొద్దిపాటి స్వేచ్ఛ, కొన్ని పౌర హక్కులనైనా కాపాడాల్సిన బాధ్యత న్యాయస్థానాలపై ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భావించే భారతదేశంలో న్యాయం విషయవలయంలో చిక్కుకుంది. ప్రజాస్వామ్య దేశాల సూచిలో భారత్ 2014లో 27వ స్థానం, 2016లో 32వ స్థానంలో ఉండగా.. ఇప్పుడది 55వ స్థానానికి పడిపోయింది. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యం సగానికి పైగా పడిపోవడం అత్యంత తీవ్రమైన పరిణామం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నియంతృత్వ విధానాలే కారణం. అన్ని వ్యవస్థలను కేంద్ర ప్రభుత్వం తమ చెప్పు చేతల్లోకి తీసుకుని ప్రజాస్వామ్యాన్ని గేలి చేస్తోంది.



మన్నవ సుబ్బారావు

నా శత్రువు నోరు విప్పకుండా చేయగల బలం, అధికారం నాకు ఉన్నప్పటికీ.. అతను తన అభిప్రాయాలను స్వేచ్ఛగా, నిర్భయంగా వెల్లడించే హక్కును నేను కాలరాయను. చివరకు అతని మాటలు నాపై విమర్శలైనా సరే. అదే నిజమైన ప్రజాస్వామ్యమని అమెరికా అధ్యక్షుడిగా పనిచేసిన అబ్రహాం లింకన్ వ్యాఖ్యానించారు. నిర్మాణాత్మకమైన ప్రతిపక్షం ఉంటేనే ప్రజాస్వామ్యానికి మనుగడ ఉంటుంది. రాష్ట్రంలో పౌరహక్కులను బలహీనపరచి పోలీసు రాజ్యాన్ని నడిపిస్తున్నారు. పాలకపక్షం ఆదేశించడం ఆలస్యం న్యాయంగా, చట్టప్రకారం ఉందా లేదా అని నిర్ధారించుకోకుండా, తప్పు చేశారా, చేయలేదా అనేది కూడా ఆలోచించకుండా అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారు. న్యాయం కోసం కోర్టులను ఆశ్రయిస్తే.. దానికోసం ఏళ్ల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తోంది. నిర్దోషిత్వాన్ని నిరూపించుకునేప్పటికీ పుణ్యకాలం కాస్తా గడిచిపోతోంది. న్యాయం అందని ద్రాక్షపండులా మారింది. న్యాయం ఆలస్యం కావడం కూడా ఒక శిక్షేనని గుర్తించాలి. చేయని నేరానికి నెల రోజులకుపైగా చంద్రబాబు జైలు శిక్ష అనుభవిస్తున్నారు. వంద మంది దోషులు తప్పించుకున్నా పర్వాలేదు.. కానీ ఒక్క నిర్దోషికి కూడా శిక్షపడకూడదనేది సహజ న్యాయసూత్రం. ప్రజాస్వామ్యాన్ని నిలబెడుతున్న నాలుగు స్తంభాల్లో అత్యంత కీలకమైంది న్యాయవ్యవస్థ. అలాంటి వ్యవస్థపై అపనమ్మకం ఏర్పడకూడదు. ప్రభుత్వాలు చేస్తున్నటువంటి తప్పిదాలను నియంత్రిస్తూ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో న్యాయస్థానాలు కీలకపాత్ర పోషించాలి. రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులను, స్వేచ్ఛను కాపాడుతూ.. వాటిని అమలుచేసేందుకు న్యాయస్థానాలు నిక్కచ్చిగా వ్యవహరించాలి.

కేవలం రాజకీయ కక్షతోనే చంద్రబాబును అక్రమంగా నిర్బంధించారని రాష్ట్ర ప్రజానీకం భావిస్తున్నారు. ఏ వ్యవస్థనైనా మేనేజ్ చేయవచ్చు, ఏ వ్యవహారం లోనైనా చక్రం తిప్పవచ్చని జగన్‌రెడ్డి రుజువు చేశారు. ఎదుటి వారిని హింసించి, బాధించి జగన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారు. ఇటీవల న్యాయ స్థానాల్లో జరుగుతున్న పరిణామాలు పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ప్రజాస్వామ్యవాదులను ఆలోచనలో పడేస్తున్నాయి. గాలిజనార్థన్ రెడ్డి బెయిల్ స్కాం అప్పట్లో పెను సంచలనం సృష్టించింది. బెయిల్ కోసం న్యాయమూర్తికి రూ.100 కోట్లు లంచం ఇవ్వజూపారని సీబీఐ కేసు నమోదు చేయడం మనం చూశాం. లంచం తీసుకుని బెయిల్ ఇచ్చిన జడ్జి జైలుపాలయ్యారు. విజయవాడలో సంచలం సృష్టించిన ఆయేషా మీరా హత్య కేసులో దోషి అనేది ఎవరో ఇప్పటికీ తేల్చలేకపోయారు. ఈ కేసులో అరెస్ట్ అయిన ప్రధాన నిందితుడు సత్యం బాబు నిర్దోషిగా బయటపడ్డాడు. కానీ కొన్ని సంవత్సరాల పాటు జైల్లో మగ్గారు. దీనికి ఎవరు బాధ్యులు? కోడికత్తి కేసులో అరెస్టైన శ్రీనుకు బెయిల్ రాకుండా వేధిస్తున్నారు. కోడికత్తి కేసు విచారణకు హాజరు కాకుండా జగన్ రెడ్డి తప్పించుకు తిరుగుతున్నారు. ఎన్ఐఏ కూడా కోడికత్తి శ్రీను అమాయకుడని తేల్చిచెప్పినా ఐదేళ్లుగా జైల్లోనే మగ్గుతున్నారు.

వాస్తవానికి న్యాయానికి సంకెళ్లు నాలుగేళ్ల క్రితమే పడ్డాయి. ఈ నెల 15వ తేదీన న్యాయానికి సంకెళ్లు పేరుతో జరిగిన వినూత్న నిరసన కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజానీకం స్వచ్ఛందంగా పాల్గొని సంఘీభావం తెలియజేశారు. అమరావతిలోనే రాజధాని కొనసాగించాలని రాష్ట్ర హైకోర్టు విస్పష్టమైన తీర్పు ఇచ్చిన తర్వాత కూడా విశాఖకు రాజధానిని తరలిస్తానని ముఖ్యమంత్రి చెప్పిన రోజే న్యాయానికి సంకెళ్లు పడ్డాయి. హైకోర్టు జడ్జీలపై అనుచితమైన వ్యాఖ్యలు చేసి, అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోనప్పుడే న్యాయానికి సంకెళ్లు పడ్డాయి. అనేక సందర్భాల్లో కోర్టు తీర్పులు ఖాతరు చేయకుండా తన ఇష్టారాజ్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న రోజే న్యాయానికి సంకెళ్లు పడ్డాయి. తీవ్రమైన ఆర్థిక నేరాలు ఎదుర్కొంటూ జగన్ రెడ్డి గత పదేళ్ల నుంచి కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకున్న రోజే న్యాయానికి సంకెళ్లు పడ్డాయి. వివేకానందరెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డి అరెస్ట్ కాకుండా న్యాయస్థానాలు కాపాడిన రోజే న్యాయానికి సంకెళ్లు పడ్డాయి. డాక్టర్ సుధాకర్, ఎమ్మెల్సీ అనంత్ బాబు సొంత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేసిన ఘటన, పోలీసుల చేతిలో లాఠీ దెబ్బలు తిని చనిపోయిన కిరణ్ కుమార్, అమర్‌నాథ్ అనే విద్యార్థిని సజీవ దహనం చేసిన ఘటనల్లో ఏ ఒక్కరికి సరైన న్యాయం లభించలేదు. ఆనాడే న్యాయానికి సంకెళ్లు పడ్డాయి. చేయని నేరానికి చంద్రబాబునాయుడు అక్రమంగా అరెస్టై జైలుకు వెళ్లిన రోజు న్యాయాన్ని ఏకంగా ఉరితీశారు.

ఇటీవల జరిగిన సభలో చంద్రబాబు అరెస్ట్ తనకు తెలియదని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చెప్పడం అబద్ధాలకు పరాకాష్ఠ. అరెస్ట్ అంశాన్ని ప్రస్తావిస్తున్నప్పుడు అతని ముఖకవళికలు, హావభావాల్లో పైశాచిక ఆనందం స్పష్టంగా కనిపించాయి. ఎవరిపైనైనా, ఎలాంటి కేసులైనా పెట్టవచ్చు, వాటికేమి పెద్దగా సాక్ష్యాధారాలు అవసరం లేదని జగన్ రెడ్డి భావిస్తున్నారు. తాను అనుకుంటే ఎవరినైనా జైలుకు పంపవచ్చని చంద్రబాబుపై కేసు ద్వారా జగన్ రెడ్డి నిరూపించారు. అరెస్టైన వారు వారి నిర్దోషిత్వాన్ని వారే నిరూపించుకోవాలి కాబట్టి కొంతకాలం జైలులో ఉంచవచ్చు. ఇలాంటి పోకడలు ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. రాజ్యాంగ వ్యవస్థలపై అపనమ్మకం ఏర్పడితే.. ప్రజాస్వామ్యం కుప్పకూలిపోతుంది. ఈ నేపథ్యంలో న్యాయవ్యవస్థ ప్రతిష్ఠ మసకబారకూడదు. దేశంలో న్యాయస్థానంపై ప్రజల్లో అచంచలమైన విశ్వాసం ఉంది. నెలరోజుల నుంచి రాష్ట్ర ప్రజానీకం న్యాయం కోసం ఎదురు చూస్తున్నారు.

ఆధారాలతో సహా దొరికి జైలుకు పోవాల్సిన ఆర్థిక నేరస్థులు, హంతకులు, దొంగలు, దోపిడీదారులు బయట తిరుగుతుంటే.. అమాయకులు, నిర్దోషులు జైళ్లలో మగ్గుతున్నారు. చంద్రబాబు నిర్దోషిగా విడుదలవుతారని ప్రజలందరూ న్యాయం కోసం పడిగాపులు కాశారు. కానీ ధర్మం దారి తప్పినట్లుంది. ప్రజలకే నిరాశే ఎదురైంది. న్యాయం ఎండమావిగా మారినా, తీర్పుల్లో నిష్పాక్షికత లోపించినా సమాజంలో అశాంతి ప్రబలుతుంది. అంతిమంగా న్యాయం గెలిస్తేనే రాజ్యాంగ వ్యవస్థలపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది.

## రైతులు కన్నీళ్లు పెట్టుకుంటుంటే... సీఎం పబ్జి ఆడుకుంటున్నాడు

- కేఆర్ఎంబీకి రాసిన ఉత్తరాన్ని వెంటనే జగన్ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి
- మండిపడ్డ దేవినేని ఉమామహేశ్వరరావు



మైలవరం (చైతన్యరథం): రైతులు కన్నీళ్లు పెట్టుకుంటుంటే.. ముఖ్యమంత్రి తాడేపల్లి కొంపలో పబ్జి ఆడుకుంటున్నారని, సిగ్గులేని ప్రభుత్వం రైతుల పంటలు ఎండిపోతుంటే కళ్ళప్పగించి చూస్తుందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు నీటి వాటాలపై కూర్చుని మాట్లాడుకునే కార్యాలయం కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు కార్యాలయాన్ని విశాఖపట్నంలో పెట్టమని కేఆర్ఎంబీ చైర్మన్‌కు ఈ దద్దమ్మలు, చేతకాన్ని వెదవలు ఉత్తరం రాయడాన్ని ఇతన్ని తుగ్లక్ అనాలా? జగ్లక్ అనాలా?. ఎక్కడ కృష్ణమ్మ.. ఎక్కడ వైజాగ్!. గంగానదిని నాసిక్‌లో పుట్టించిన ఎడిషనల్ జనరల్ అడ్వకేట్ పొన్నవోలు సుధాకర్ వాదనలు వినిపించి 38 రోజుల పాటు చంద్రబాబును రాజమండ్రి జైల్లో పెట్టిన అసమర్థుడు. కేఆర్ఎంబీకి రాసిన ఉత్తరాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. నాణ్యమైన విద్యుత్ ఇచ్చి సాగర్ జలాలను ఇచ్చి పంటలను కాపాడాలని దేవినేని ఉమ డిమాండ్ చేశారు. మైలవరం రెడ్డిగూడెం మండలం రంగాపురం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రైతులతో కలిసి టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ధర్నాకు దిగారు. రంగాపురం సబ్ స్టేషన్ ఎదుట రైతులతో కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నాణ్యమైన కరెంటు ఇచ్చి సాగర్ జలాలు అందించి పంటలను కాపాడాలంటూ ఆందోళనకు దిగారు. కేఆర్ఎంబీ కార్యాలయాన్ని మార్చాలంటూ ఏపీ ప్రభుత్వం ఇచ్చిన లేఖను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బూత్ పరిధిలో విస్తృతంగా పర్యటించి, ప్రజలకు భరోసా కల్పించండి

- టీడీపీ పార్టీ అవశ్యకతను ప్రజలకు వివరించండి
- మాజీ మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్. అబ్దుల్ అజీజ్



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు నగరంలోని గోమతి నగర్‌లో గల టీడీపీ నగర నియోజకవర్గ కార్యాలయంలో మాజీ మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 39వ డివిజన్ విస్తృత స్థాయి సమీక్షా సమావేశంలో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ.. బూత్ కన్వీనర్‌లు, బీఎల్‌ఏలు బూత్ పరిధిలో విస్తృతంగా పర్యటించాలని, ప్రతి ఒక్కరినీ చిరునవ్వుతో పలకరిస్తూ ప్రజలకు మనం ఉన్నామన్న భరోసా కల్పించాలని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ సూచించారు. రాజకీయాలు అనేవి సమాజ సేవ అని ప్రజలకు, ఓటర్ లకు టీడీపీ, నారాయణ ల ఆవశ్యకతను ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని ఏ విధంగా పరిష్కరించాలి అనేది ఒక ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజ హితం, మార్పు కోసం పనిచేస్తున్నామన్న భావన తో పని చేయాలని అన్నారు. ఎన్నికల వ్యవస్థ పూర్తిగా మారిపోయిందని, దుర్మార్గపు ప్రభుత్వాన్ని తీసేసి, మంచి ప్రభుత్వాన్ని తీసుకువచ్చే విధంగా అందరూ కష్టపడి పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో మామిడాల మధు, తాళ్ళపాక అనురాధ, విజేత రెడ్డి, అన్నంగి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు రాజధానుల ప్రతిపాధన మూడునాళ్ల ముచ్చటే

- విశాఖను దోచుకునేందుకే ఉత్తరాంధ్రపై కపట ప్రేమ: మన్నవ మోహనకృష్ణ

గుంటూరు (చైతన్యరథం): లూటీ, పన్నుల మోత, ధరల వాత నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని ప్రాంతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతున్నాడు. రాజధానుల మార్పు అధికారం జగన్‌రెడ్డికి లేదని హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులు స్పష్టం చేశాయి. ఆ విషయం తెలిసి కూడా జగన్‌రెడ్డి ఉద్దేశ్యపూర్వకంగా ప్రాంతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టి కుట్ర రాజకీయాలు చేస్తున్నారు. ఇప్పుడు విశాఖ నుండి పాలన పేరుతో మరో కుట్రకు తెరలేపాడు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉత్తరాంధ్రలో గత మూడున్నరేళ్లలో 72 వేల రిజిస్ట్రేషన్లు జరిగా యి, 41 వేల ఎకరాలు చేతులు మారాయి.



లక్షల కోట్ల ఆస్తులు జగన్ రెడ్డి గ్యాంగ్ లూటీ చేసింది. ఉత్తరాంధ్రకు తలమానికమైన రుషికొండను బోడిగుండు చేసి... ప్రజాధనం మంచి నీళ్లుగా ఖర్చు చేసి విశాలమైన భవనాలను నిర్మించారు. దసపల్లా భూముల్లో విజయసాయిరెడ్డి తన బినామీలతో రూ.3 వేల కోట్లు దోపిడీ చేశారు. గంగవరం పోర్టును అదానీకి కట్టబెట్టి అందులోనూ కమిషన్లు దండుకున్నారు. పోస్కోతో చీకటి ఒప్పందం చేసుకుని విశాఖ స్టీల్ ప్లాంట్‌లో వాటాల కోసం అర్రులు చాస్తున్నారు.

చైతన్యరథం

భూదందా, దోపిడి, బాక్సైట్

# దోచుకోవడానికి విశాఖ వెళుతున్న జగన్

- అప్పటివరకు ఎందుకు ... ఇప్పుడే వెళ్లిపో..
- రాష్ట్రానికి, అమరావతికి పట్టిన దరిద్రం వదిలిపోతుంది
- మాజీ మంత్రి దేవినేని ఉమా



మైలవరం (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌పై ఆ పార్టీ శ్రేణులు భగ్గుమంటున్నాయి. 'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని వివరిస్తూ ప్రతి ఇంటా ప్రజలను కలిసి కరపత్రాలు అందజేస్తున్నారు. చంద్రబాబుకు ప్రజలంతా అండగా ఉన్నారని అయన నిర్దోషిగా త్వరలోనే బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో బాబుతో నేను రిలే నిరాహార దీక్షలు 28వ రోజుకు చేరుకున్నాయి. దీక్ష శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర సందర్శించారు. దీక్షలో కూర్చున్న వారికి సంఘీభావం తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... "ముఖ్యమంత్రి సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. ముఖ్యమంత్రి జగన్ ప్రతి బహిరంగ సభలో నేను అక్టోబర్, డిసెంబర్ లోపు వెళ్లి పోతాను అని సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడుని... అప్పటివరకు ఎందుకు ఇప్పుడే వెళ్లిపోతే రాష్ట్రానికి అమరావతికి పట్టిన దరిద్రం వదిలిపోతుందని వ్యాఖ్యానించారు. వైజాగ్‌లో టన్నులు కొట్టుకొని 500 కోట్లతో ఒక బంగాళా కట్టుకొని సముద్ర తీరంలో విహారయాత్ర నువ్వు నీ కుటుంబం చేసేందుకు వెళుతున్నారా? నీ కమ్మోదు ఖర్చు పాతిక లక్షలు పైపులైన్ ఖర్చు ఆరు లక్షలు ప్రజలు కథలుగా చెప్పుకుంటున్నారు. విశాఖలో దోచుకున్న 40వేల ఎకరాలను అమ్ముకోటానికి పోతున్నావా? ఈ నాలుగేళ్లు పక్క రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేశావు! న్యాయస్థానాల్లో విచారణ జరుగుతుండగా ముఖ్యమంత్రి బాధ్యత లేకుండా మాట్లాడుతున్నాడు దీన్ని సుమోటాగా పరిగణించి కేసు నమోదు చేయాలి. క్యాపిటల్ అని చెప్పడానికి నువ్వు ఎవరివి? అమరావతి తాడేపల్లిలో కొంప గొట్టు కున్నాను అని నా మీద పడి ఏడ్చావు మా నాయకుడు కొంపకట్టుకున్నాడు అమరావతి కాదంటే మేము రాజీనామాలు చేస్తామన్న ఎమ్మెల్యేలు సన్నాసులు ఎక్కడికి వెళ్లి పోయారు?" అని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ధ్వజమెత్తారు. 38 రోజులుగా కనీస వసతులు కూడా లేకుండా చంద్రబాబు ఆరోగ్యాన్ని దెబ్బతీశారని, న్యాయం ధర్మం గెలవాలి కోట్లాదిమంది ప్రజల ఆశీస్సులతో చంద్రబాబు నాయుడు మనందరి మధ్యకు వస్తారని దేవినేని ఉమా వ్యాఖ్యానించారు.

## జగన్ పాలన వద్దనడానికి జనంలో వంద కారణాలు : పల్లె రఘునాద్‌రెడ్డి

పుట్టపర్తి (చైతన్యరథం): నియోజకవర్గం అమడగూరు మండలం గ్రామపంచాయతీ నందు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అక్రమ అరెస్టుపై సత్యసాయి జిల్లా పుట్టపర్తి ఇన్చార్జ్ తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బాబుతో మేము సైతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేము సైతం అంటూ ఇంటింటికీ కరపత్రాలు ఇస్తూ 9261292612 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చి చంద్రబాబునాయుడుకి మీ మద్దతు తెలియజేయాలని ప్రజలకు జగన్ చేస్తున్న కుట్రను, మోసాన్ని మరియు అన్యాయంగా ఎటువంటు అవినీతి జరగకుండానే నేరం మోపి చంద్రబాబునాయుడుని జైలుకు పంపారని తెలిపారు. అవినీతి జరిగి వుంటే ఇప్పటికే సాక్షాలు చూపేవారని, కేవలం కక్ష సాధింపు కోసమే ఇలా అక్రమంగా కేసులు మోపుతున్నారని ఇది ఇలాగే కొనసాగితే రానున్న కాలంలో సామాన్య ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధి వైపు అడుగేసి భవిష్యత్తు మార్చుకోవాలంటే చంద్రబాబు నాయుడుని గెలిపించుకోవాలని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం అభివృద్ధి జరిగిందని ఒక్కసారి ఆలోచించాలని, జగన్ ప్రభుత్వం వ్యవస్థలు నాశనం చేయడమే కాకుండా యువతకు ఉద్యోగాలు లేకుండా చేస్తుంది మండిపడ్డారు. అందుకే ఈసారి ప్రజలు మేలుకోక పోతే ఈ రాష్ట్రం అధోగతి పాలవుతుందని పల్లె రఘునాథ్ రెడ్డి హెచ్చరించారు.



## బాబు హత్యకు జగన్ కుట్ర: కనపర్తి



పల్నాడు (చైతన్యరథం): పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యర్థుల ప్రాణాలను అలవోకగా తీసేయటం వైఎస్ కుటుంబానికి వెన్నతో పెట్టిన విద్యని ధ్వజమెత్తారు. సొంత బాబాయినే తమ్ముళ్ళతో హత్య చేయించిన జగన్మోహనరెడ్డికి చంద్రబాబుని చంపించటం ఓ లెక్క కాదన్నారు. మైనింగ్ వ్యాపారంలో భాగస్వామ్యంకోసం టీసీ వర్గానికి చెందిన వెంకట నరసయ్యను అతి కిరాతకంగా హత్య చేయించిన చరిత్ర వైఎస్ కుటుంబానిదేనని అన్నారు. చంద్రబాబు ఆరోగ్యం ఆందోళనకరంగా ఉందని ప్రముఖ వైద్య నిపుణులు చెపుతున్నా వినకుండా జైల్లోనే చికిత్స చేయటం వెనుక భారీ కుట్ర దాగిఉందని అన్నారు. ప్రవేటు ఆసుపత్రిలో చూపించి చికిత్స చేస్తే ప్రభుత్వానికి వచ్చిన నష్టమేంటని ప్రశ్నించారు. ప్రభుత్వ వైద్యుల పనితీరు ఎంపీ రఘురామకృష్ణంరాజు విషయంలో తేటతెల్లమైందని అన్నారు. పరిటాల రవి హత్యకేసులో ప్రధాన నిందితులు జైల్లోను, సాక్షులు బయట వరుసగా హత్యలకు ఎలా గురయ్యారో జైళ్ల డీఐజీకి తెలియందికాదన్నారు. కేసులు విచారణ జరిపితే శాశ్వతంగా జైల్లో ఉండే జగన్మోహనరెడ్డి మాటలువిని పోలీసు అధికారులు పరిధులుదాటి ప్రవర్తిస్తున్నారని అన్నారు. కోడికత్తి డ్రామాలో దళిత యువకుడిని బలిచేసిన మంత్రి బొత్స, ఆయన మేనల్లుడు శ్రీనుపై ఎన్ ఐ ఏ విచారణ జరపాలన్నారు. ఉండవల్లి అరుణ్ కుమార్ లాంటి ఊసరవెల్లులు ఎంతమంది మొరిగినా ప్రజలు పట్టించుకోరన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ఆరోపణలపై టీడీపీ నేతలు వర్ల రామయ్య, పట్టాభి విసిరిన సవాలుకు సజ్జల ఇంతవరకూ ఎందుకు స్పందించలేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెచ్.ఆర్.డి సభ్యులు వల్లేపు నాగేశ్వరరావు, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్ బాబు, రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి మన్నాన్ షరీఫ్ పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు చేసిన తప్పేంటి...?

- నైపుణ్య శిక్షణ కేంద్రాలతో మన బిడ్డలకు ఉద్యోగాలు కల్పించడమే నేరమా...?
- బాబుకు మెరుగైన వైద్యం అందించాలని గుంటూరు బీసీ సెల్ నేతల డిమాండ్



గుంటూరు (చైతన్యరథం) : నాలుగున్నర దశాబ్దాలుగా సమాజం అనే దేవాలయంలో ప్రజలనే దేవుళ్ళుగా పూజిస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుపై రాజకీయ కక్ష సాధింపులు పరాకాష్టకి చేరాయని గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం టీడీపీ రాష్ట్ర బీసీ విభాగం అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుని నిరసిస్తూ, బాబు ఆరోగ్యం మెరుగు పడేలా చంద్రబాబు వ్యక్తిగత వైద్యుల బృందం పర్యవేక్షణలో ప్రభుత్వం వైద్యం అందించాలని డిమాండ్ చేస్తూ గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా బీసీ విభాగం నాయకులు గుంటూరు నగరంలోని శంకర్ విలాస్ సెంటర్ నందు ప్రకాశం పంతులు విగ్రహం వద్ద నుండి హిందూ కాలేజీ సెంటర్ జ్యోతిరావు పూలె విగ్రహం వరకు సైకిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించి అనంతరం పూలెకి వినతి పత్రం అందించారు. గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ... ఫ్యాక్షన్ బుద్ధితో జగన్ తన పైశాచిక ఆనందం కోసం 74 ఏళ్ల వయస్సులో ఉన్న టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబుపై వేధింపులకు దిగారని అన్నారు. చంద్రబాబునాయుడు చేసిన తప్పేంటి...? నైపుణ్య శిక్షణ కేంద్రాలతో మన బిడ్డలకు ఉద్యోగాలు కల్పించడమే నేరమా...? కుటుంబం కన్నా ప్రజలే ముఖ్యం అంటూ పగలు, రాత్రి కష్టపడడం తప్పా..? ప్రజా సమస్యల కోసం రోడ్డెక్కి ప్రభుత్వాన్ని నిలదీయడం అపరాధమా అని ప్రశ్నించారు. అవినీతి బురదలో నిండా మునిగిన జగన్... ఆ బురదను అందరికీ అంటించేందుకు పన్నిన కుట్రలో భాగమే ఈ స్కిల్ డెవలప్మెంట్ కేసులని అన్నారు. టీడీపీపై ఎన్ని అక్రమ కేసులు దాడులు చేసిన రాబోయే రోజుల్లో రెట్టించిన ఉత్సాహంతో ఎన్నికలకు సిద్ధమవుతారు. వైసీపీ నాయకులరా గుర్తుపెట్టుకోండి... రాబోయే రోజుల్లో కచ్చితంగా మూల్యం చెల్లించుకోక తప్పదు అని వేములకొండ హెచ్చరించారు.

## అక్రమ కేసులతో టీడీపీ నేతలను నిరోధించలేరు

- గుడివాడ మాజీ శాసనసభ్యులు రావి వెంకటేశ్వరరావు

గుడివాడ (చైతన్యరథం): కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామములో ఆగష్టు 24న యువగళం పాదయాత్రలో జరిగిన గొడవలో గన్నవరం టీడీపీ ఇన్ ఛార్జ్ యార్లగడ్డ వెంకట్రావుతో పాటు మరో 20 మందిపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు అయ్యాయి. బాధితులు హైకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో వారికి 41ఎ నోటీసులు జారీ చేయమని రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు ఇవ్వగా స్థానిక జిల్లా కోర్టు మచిలీపట్నం వారి నిబంధనల ప్రకారము ఒక్కొక్కరికి 10,000 రూ. బాండ్లతో ఇద్దరు చొప్పున పూచీకత్తులు సమర్పించాలని తీర్పు వెలువరించిన నేపథ్యంలో బాధితులను గుడివాడ మాజీ శాసన సభ్యులు రావి వెంకటేశ్వరరావు దగ్గరండి వ్యక్తిగత పూచీకత్తుపై విడిపించారు. వీరవల్లి పోలీస్ స్టేషన్ నుంచి విడుదలైన వీరికి



సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, కృష్ణాజిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు ముళ్ళపూడి రమేష్ చౌదరి, జిల్లా తెలుగుయువత కార్యదర్శి మందాడి రవీంద్ర, యం.పి.టి.సి.సభ్యులు పునులూరు లక్ష్మీనారాయణ, అమృతపల్లి సూర్యనారాయణ, టిడిపి నాయకులు కసుకుర్తి అర్జునరావు, పునులూరి పూర్ణ వెంకటప్రసాద్ తదితరులు సంఘీభావం తెలియచేసారు. ఈ సందర్భముగా రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అక్రమ కేసులతో టిడిపి అధినేత చంద్రబాబునాయుడును గత 38 రోజులుగా రిమాండ్ లో ఉంచడం దారుణమని బుధవారం సుప్రీమ్ కోర్టులో తీర్పు అనంతరం కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు రావడం ఖాయమన్నారు.

## చంద్రబాబుని ప్రజల నుంచి దూరం చేసేందుకు కుట్ర జరుగుతోంది : వల్లూరి కిరణ్



విజయవాడ (చైతన్యరథం): చంద్రబాబునాయుడిని ప్రజల నుంచి దూరం చేసేందుకు తాడేపల్లి ప్యాలెస్ వేదికగా కుట్ర జరుగుతోందని టీడీపీ యువనేత వల్లూరి కిరణ్ అన్నారు. 73 ఏళ్ల చంద్రబాబు ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. స్కిన్ ఎలర్జీతో బాధపడుతున్న చంద్రబాబుకి 34 రోజులుగా జైల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బందిపెట్టడమే కాకుండా ఆయన్ను అనారోగ్యంపాలు చేసేందుకు కుట్రలు జరుగుతు న్నాయి. డాక్టర్ల పేరుతో జైలు సూపరింటెండ్ హెల్త్ రిపోర్ట్ ఇవ్వడం జగన్ రెడ్డి కుటిల రాజకీయం భాగం కాదా? చంద్రబాబు వ్యక్తిగత సిబ్బందితో వైద్యం చేసేందుకు ఎందుకు నిరాకరిస్తున్నారు? చంద్రబాబు నెల రోజుల్లో 5 కేజీల బరువు తగ్గడం ఆందోళన కలిగిస్తోంది. తక్షణమే చంద్రబాబు వ్యక్తిగత వైద్యులను అనుమతించాలి. ఎయిమ్స్ లాంటి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో చేర్పించి మెరుగైన వైద్యం అందించాలని కిరణ్ అన్నారు.

# ఇదేం రాక్షసానందం జగన్..?

- మాజీమంత్రి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి
- చిలకలూరిపేట తెదేపాలోకి కొనసాగుతున్న చేరికలు



చిలకలూరిపేట (చైతన్యరథం) : మాజీ సీఎం, ప్రతిపక్ష నేత, 73 ఏళ్ల పెద్దమనిషిని అక్రమ అరెస్టు చేయడమే కాక ఆరోగ్యం బాగాలేదని వైద్యులు నివేదికలు ఇచ్చినా సరైన వైద్యం అందించకుండా సీఎం జగన్ రాక్షసానందం పొందుతున్నారని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్ కనీసం మనిషిగా కూడా ఆలోచించలేని పరిస్థితులకు చేరుకున్నారని చెప్పడానికి చంద్రబాబు పట్ల ఆయన ప్రవర్తిస్తున్న తీరే నిదర్శనమని ఆయన అన్నారు. చిలకలూరిపేట 14వ వార్డుకు చెందిన ముస్లిం యువకులు యూనిట్ ఇంచార్జ్ షేక్ బీడింగ్ కరిముల్లా అధ్వర్యంలో షేక్ ఫారూక్, వెంకట్ ,షేక్ సుభాని, ముస్కాన్, రియాజ్, అజీజ్, సల్మాన్, రబ్బాని,గౌస్ ,బాజీ వలి,బాజీ గన్ను, నాగూర్,అఫాజ్ ,ఖరీం , జోతి సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో వారికి ప్రత్తిపాటి తెదేపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు. తన ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఎంతోమంది ముఖ్యమంత్రులను చూశాను, జగన్ లాంటి వ్యక్తిని, ఇంత పగాప్రతీకారాలతో రగిలిపోతూ కనీస మానవత్వం మరిచిన పాలకుడిని ఎన్నడూ చూడలేదన్నారు. ఒక్క ఆధారం కూడా లేకుండా చంద్రబాబు నిర్బంధించడమే అన్యాయం అని ఇన్ని రోజులుగా ప్రశ్నిస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం ఇప్పుడు జైలు అధికారుల ద్వారా కుట్రలు అమలు చేస్తూ చంద్రబాబు ప్రాణాలకే హాని తలపెట్టాలని చూస్తోందని మండిపడ్డారు. చంద్రబాబు ఇంకా రిమాండ్ ఖైదీనే అన్న విషయం కూడా మరిచిపోయినట్లున్నారని అన్నారు. చంద్రబాబును తక్షణం ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. జైలు అధికారులపై మాకు ఎలాంటి నమ్మకం లేదన్నారు. కోర్టు కేసులు తేలే వరకు కనీసం చంద్రబాబును ఆయన వ్యక్తిగత వైద్యుల సమక్షంలో ఆస్పత్రిలో ఉంచి మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి జరగాలంటే.. మళ్లీ చంద్రబాబును సీఎం చేసుకోవాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. వైకాపా వైఖరి నచ్చక.. తెదేపాను అధికారంలోకి తీసుకొచ్చి చిలకలూరిపేటను అభివృద్ధి చేసుకోవాలనే సంకల్పంతో తెదేపాలో చేరినట్లు ముస్లిం యువకులు చెప్పారు.

## ర్యాలీలకూ అనుమతి లేదనడం సిగ్గుచేటు



- సైకిల్ ర్యాలీని అడ్డుకోవడం జగన్ రెడ్డి పిరికితనానికి నిదర్శనం

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రజలకు రక్షణ లేదు. పౌర హక్కులంటే గౌరవం లేని ప్రభుత్వం ఉందని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టు నేపథ్యంలో రాష్ట్ర టిడిపి బీసీ విభాగం అధ్యక్షులుశ్రీ కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు విజయవాడలో సంఘీభావంగా సైకిల్ ర్యాలీ చేపట్టగా పోలీసులు అడ్డుకోవడాన్ని తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి తప్పుబట్టారు. నిరసన తెలపడం ప్రజల హక్కు అని గతంలో చంద్రబాబు కాన్వాయిపై రాళ్లు వేసిన వైసీపీ నేతల్ని సమర్థించిన జగన్ రెడ్డి, ఇప్పుడు శాంతియుతంగా జరుగుతున్న సైకిల్ ర్యాలీని అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు. పోలీస్ యాక్ట్ 30, సెక్షన్ 144 అమల్లో ఉన్నాయంటూ ర్యాలీలను అడ్డుకోవడం జగన్ రెడ్డి పిరికితనానికి నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో ఎన్నాళ్ల పాటు పోలీస్ యాక్ట్ అమల్లో ఉంచుతారని ప్రశ్నించారు. జగన్ రెడ్డి ప్రజల్లోకి రావడానికి భయపడుతూ పరదాల చాటున తిరుగుతున్నాడు. ఇప్పుడు ప్రజలు రోడ్డెక్కితే పోలీస్ యాక్ట్ అంటూ అడ్డుకుంటున్నాడు. ఇంత భయపడే బదులు డైపర్లు వేసుకోవచ్చుగా అని ఎద్దేవా చేశారు. రాజ్యాంగం ప్రసాదించిన నిరసన తెలిపే హక్కుని కూడా నియంత జగన్ రెడ్డి కాలరాసేందుకు ప్రయత్నిస్తున్నాడు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాడని ఆగ్రహించారు. పౌర హక్కులపై జగన్ రెడ్డి పెత్తనం చెలాయించాలనుకుంటే పాడెకడతామని హెచ్చరించారు.

## బాబుకు త్వరగా బెయిల్ రావాలని శివాలయంలో పూజలు



- టీడీపీ ఇంచార్జి డా.జీ వి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

ప్రొద్దుటూరు (చైతన్యరథం): నారా లోకేష్ ఆదేశాల మేరకు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆయన తొందరగా బెయిల్ రావాలని ప్రొద్దుటూరులోని స్థానిక శివాలయంలో పూజలు నిర్వహించి, ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డా. జి. వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి 108 టెంకాయలు కొట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో, రాజుపాలెం రూరల్ మండల కన్వీనర్ ధన రెడ్డి విశ్వనాథరెడ్డి, ప్రొద్దుటూరు రూలర్ మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి కొర్రపాడు సర్పంచ్ ధనరెడ్డి శ్రీనివాసులురెడ్డి , సర్పంచ్ సాన వెంకట సుబ్బారెడ్డి,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులు యాదవ్,వెంగలాయపల్లి సర్పంచ్ పాడూరు శ్రీనివాసులరెడ్డి,37 వార్డ్ పొట్టిపాటి గంగాధర్,మోతుకూరు వెంకటసుబ్బయ్య, పర్లపాడు చంద్ర, పెన్నా నగర్ మాబు సున్నా , కడప జిల్లా అధికార ప్రతినిధి అవుల దస్తగీరయ్యా, కౌన్సిలర్ పాణ్యం సుబ్బరాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సుంకర వేణుగోపాల్,ప్రొద్దుటూరు పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు తమటం భరత్ కుమార్ రెడ్డి పొద్దుటూరు పట్టణ మహిళా అధ్యక్షురాలు భోగాల లక్ష్మీనారాయణమ్మ, 40 వార్డ్ లక్ష్మీదేవి,సావిత్రి,గోపవరం సుబ్బారెడ్డి, ప్రొద్దుటూరు పట్టణ వాణిజ్య విభాగ అధ్యక్షుడు మిట్ట బాలచరణ్ కుమార్, పర్లపాడు సౌరెడ్డి,గౌతమ్ బోయిన గోపీనాథ్, ప్రొద్దుటూరు పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు, మధుబాబు బాబురాష్ట్ర దేవాంగ కమిటీ సభ్యులు,14 మస్తాన్ గోలే, అమృత నగర్ పాల సుబ్బారాయుడు, అక్కడ వేముల గడ్డం సత్యం రెడ్డి, ఎల్వి రమణారెడ్డి,35 వార్డ్ నాగ సుబ్బారాయుడు , విరాట్ నగర్ శ్రీనివాసులు రెడ్డి,గోపవరం గగ్గుటూరి గౌస్ మొహిద్దీన్, భగత్ సింగ్ కాలనీ పట్నం మా భాష, మీనాపురం రామ్మోహన్ నాయుడు,లీగల్ సెల్ వినోద్ కుమార్ పెన్నా నగర్ మజీద్,మెరువా మూర్తి,8 వార్డ్ సుర సుర శ్రీనివాసులు , మధు,పగిడాల కన్నయ్య ,దొరసానపల్లి ఎన్టీటీ నాగయ్య,నశ్యం వెంకటసుబ్బయ్య, నందమూరి షరీఫ్, చౌటపల్లి శివ నరసింహులు ,10 వార్డ్ పల్ల అంజిబాబు,అమృత నగర్ బొమ్మిశెట్టి భానుమతిటీడిపి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాల్గవరోజు నవగ్రహ శాంతి హోమం నిర్వహించిన నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములకొండ జోగారావు అశ్విని దంపతులు

- హాజరైన రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ
- దైవ సంకల్పంతో చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలి : నెహ్రూ



జగ్గంపేట (చైతన్యరథం) : రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ తలపెట్టిన తొమ్మిది రోజుల నవగ్రహ శాంతి హోమం లో భాగంగా నాలుగవ రోజు జగ్గంపేట నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములకొండ జోగారావు అశ్విని దంపతులు పీట లపై కూర్చుని హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు మాట్లాడుతూ న్యాయపోరాటం, ధర్మపోరాటంతో పాటు భగవంతుడి ఆశీస్సులతో చంద్రబాబు సత్య శీలుడుగా కడిగిన ముత్యంలా బయటికి రావాలని ఆయన భగవంతుడు ఆశీస్సులతో సంపూర్ణ ఆయురారోగ్యాలతో రాష్ట్రానికి మళ్ళీ ముఖ్యమంత్రి అవ్వాలని ఈ నవగ్రహ శాంతి హోమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, ముంద్రు ఎర్రబాబు, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, రేఖ బుల్లి రాజు, బోండా రాజేష్, సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ, మండపాక వెంకటాచలం, దేగల సత్తిబాబు, పైన్ని వెంకటేశ్వరరావు, కొంద్రు అప్పలరాజు, సాంబతుల చంద్రశేఖర్, కోడూరి రమేష్, కొండ్రోతు శ్రీను, నల్లమాటి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## 'బాబుతో నేను' ఇంటింటికి ప్రచార కార్యక్రమం : ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు (చైతన్యరథం): బాబుతో నేను ఇంటిం టికి ప్రచారం కార్యక్రమంలో కందు కూరు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావుతో పాటు నాయకులు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ, చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి వివరించారు. ప్రజల నుండి 9261292612 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పించారు. 9వ వార్డు లోని రామాలయంలో పూజల అనంతరం, గాయత్రి డిగ్రీ కాలేజీ, రెవెన్యూ కాలనీ ప్రాంతాల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షుడు రమేష్ బాబు, స్థానిక నాయకులు చదలవాడ కొండయ్య, దామా మల్లికార్జున, కాకుమాని శ్రీను, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు చెన్నారెడ్డి వెంకటరమణ, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, దామా కోటేశ్వరరావు, దూదిపల్లి మహేష్, కల్లూరి శీను, ఇమ్మానియేల్, ఏసుపోగు రవి, సుదర్శన్, గోచిపోతల మోషే, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, రాయపాటి శ్రీనివాసరావు, బత్తిన మాల్యాద్రి, కల్లూరి వెంకటేశ్వర్లు, సవిడిబోయిన వెంకటకృష్ణ, పులి నాగరాజు, షేక్ సలాం, వడ్డెళ్ళ వెంకట్రావు, కాకుమాని మాల్యాద్రి, సయ్యద్ జియావుద్దీన్, షేక్ కరిముల్లా, ముప్పరపు వేణు, గుమ్మా శివ, అత్తంటి శివకృష్ణ, అత్తోట మాల్యాద్రి, కోటపూరి శ్రీనివాసులు, వల్లమూడి చెంచు నారాయణ, రాజశేఖర్, ఓరుగంటి రామ్మూర్తి, అబ్దుల్ రెహమాన్, కోటేశ్వరరావు, శ్రీనివాసులు, మద్దాలి రమేష్, నగర జయకృష్ణ, వలేటి వెంకటేశ్వర్లు, పాలంకి ప్రసాదు ఇతర నాయకులు పాల్గొన్నారు..

## దివిసీమ చివరి సాగుభూములకు నీరు అందించాలని స్పందనలో టీడీపీ నేతల అర్జీ

అవనిగడ్డ (చైతన్యరథం): అవనిగడ్డ స్పందన కార్యక్రమంలో దివిసీమ ప్రాంతంలో చివరి సాగు భూముల వరకు సాగునీరు సరఫరా చేయాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తు.. స్పందనలో అర్జీ సమర్పించాం. అవనిగడ్డ నియోజకవర్గం లోని అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక, మండలాలు సముద్ర మనకు అతి సమీపమున గల మండలాలు. ఈ మండలాలలో వరి సాగు తప్ప వేరే పంటలు పండే అవకాశం లేదు. ఈ మూడు మండలాలలోని రైతులు సన్న కారు మరియు చిన్న కారు రైతులు మాత్రమే ఉన్నారు. కృష్ణ డెల్టాలు అవనిగడ్డ నియోజకవర్గంలోని సాగు భూములు చివరి భూములుగా ఉన్నవి. ఈ భూములకు బ్యారేజీ నుండి దిగువకు సాగునీరు రావాలంటే సుమారు 2, వేల క్యూసెక్కుల నీరు మెయిన్ కెనాల్ గుండా ప్రవహిస్తే చివరి భూములకు సాగునీరు అందే పరిస్థితి ఉంది.

ఈ సంవత్సరం సాగు భూములకు ప్రభుత్వం సరఫరా చేయవలసిన క్యూసెక్కుల నీరు సరఫరా అందకపోవటం వలన పంట భూములు నీరు అందక ఎండిపోతున్నవి. ఒకవేళ సాగునీరు వచ్చిన వంతులు వారీగా వేయటం వలన వంతులలో వచ్చిన సాగునీరు ముందున్న రైతులే ఉపయోగించుకొనుచున్నారు. దిగువ రైతులకు నీరు వెళ్ళటం లేదు. దీనివలన రైతుల్లో గొడవలు వచ్చే పరిస్థితి నెలకొంది. ప్రకృతి ద్వారా వచ్చే వర్షాలు కూడా సక్రమంగా పడలేదు. వరుణ దేవుడు కూడా కరుణించడం లేదు. దివిసీమ ప్రాంతంలో రైతులకు సాగునీరు అంతకు పడుతున్న బాధలను, అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాగునీరు రైతులందరికీ పొలాలకు అందించే ఏర్పాట్లు చేయవలసిందిగా, అవనిగడ్డ టీడీపీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.



## చంద్రబాబు క్షేమం కోరుతూ మోకాళ్లపై కొండెక్కిన విభిన్న ప్రతిభావంతుడు



సింగరాయకొండ (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్ మోకాళ్లపై సింగరాయకొండలో ప్రసిద్ధిగాంచిన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మెట్లెక్కి నిరసన తెలిపారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చంద్రబాబు క్షేమంగా జైలు నుంచి బయటకు రావాలని కోరుకున్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ వైసీపీ ప్రభుత్వానికి మంచి బుద్ధి కలిగించాలని, మా నాయకుడు త్వరగా జైలు నుంచి విడుదల కావాలని, ఆ దేవుడిని ప్రార్థించానని షేక్.అబ్దుల్ అజీమ్ తెలిపారు.

## చంద్రబాబు ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న వైసీపీ

- అయనకు ఏమైనా జరిగితే పరిస్థితులు ఎలా ఉంటాయో ఊహించుకోండి
- చిన్నపిల్లాడి దగ్గర నుంచి పండు ముసలి వరకు అంతా ఖండిస్తున్నారు
- బాబు కోసం మేము సైతం కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు



రాప్తాడు (చైతన్యరథం): ప్రతిపక్షాలను ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కోలేక కుట్ర రాజకీయాలతో సీఎం జగన్ ముందుకు వెళ్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. బాబు కోసం మేము సైతం కార్యక్రమంలో భాగంగా ఆమె రామగిరి మండలం, నసనకోట గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టుకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. చంద్రబాబుని స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎలా అరెస్టు చేశారు. అందులో నిజానిజాలు ఏంటి అన్నది ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా గత కొన్ని రోజులుగా చంద్రబాబు ఆరోగ్యం క్షీణిస్తున్న విషయం గురించి ప్రజలకు అర్థమయ్యేలా పరిటాల సునీత వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు ఆరోగ్యంతో జగన్ చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఆరోగ్యంపై రోజుకొక మాట చెబుతూ టిడిపి కార్యకర్తలను ఆందోళనకు గురి చేస్తున్నారన్నారు. చంద్రబాబుకి ఏమైనా జరిగితే రాష్ట్రంలో పరిస్థితులు ఎలా ఉంటాయో ఒకసారి ఆలోచించుకోవాలని సూచించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు దేశంలోని అన్ని ప్రాంతాల్లో కూడా చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ నిరసనలు తెలియజేస్తున్నారని పరిటాల సునీత అన్నారు. చిన్న పిల్లాడి దగ్గర నుంచి పండు ముసలి వరకు నిరసనలు తెలియజేస్తున్నా ఈ గుడ్డి ప్రభుత్వానికి కనిపించడం లేదని విమర్శించారు. చంద్రబాబుని అరెస్టు చేసి ఇప్పటికే 37 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ఒక్క ఆధారం కూడా చూపలేకపోతున్నారన్నారు. ఏదో ఒక అడ్డంకి వేసి చంద్రబాబుని బయటికి రాకుండా చూడాలన్నదే జగన్ సర్కార్ లక్ష్యమని సునీత విమర్శించారు.

### నారా లోకేష్ సహకారంతో

## 50 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

- స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో మహిళలకు ఉచితంగా శిక్షణ, కుట్టు మిషన్లు అందిస్తున్న నారా లోకేష్
- శిక్షణ పొందిన "27"వ బ్యాచ్ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ
- కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేసిన నియోజకవర్గ తెలుగు మహిళ విభాగం నాయకులు



**మంగళగిరి టౌన్, (చైతన్యరథం) :** స్వయం ఉపాధి కల్పన, ఆర్థిక స్వావలంబనే స్త్రీశక్తి ధ్యేయం అని నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి అన్నారు. స్త్రీ శక్తి ద్వారా మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలాల్లో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్ లో సోమవారం సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 27వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 50 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. మిషన్లు అందుకున్న లబ్ధిదారులు నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గ మహిళలు తమ స్వంత కాళ్ళపై నిలబడి కుటుంబ పోషణకు చేదోడు వాదోడుగా ఉండేందుకు నారా లోకేష్ ఆర్థిక సహకారంతో అందిస్తున్న కుట్టు మిషన్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. నియోజకవర్గంలోని మహిళలు స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంభన సాధించాలన్న ఉద్దేశ్యంతో నారా లోకేష్ స్త్రీశక్తిని నెలకొల్పినట్లు తెలిపారు. టీడీపీ అధికారంలోకి వస్తూనే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, అమ్మకు వందనం కింద రూ.15వేలు, ఇంట్లోని మహిళలందరికి నెలకు రూ.1500 చొప్పున ఆర్థిక సహాయం అందుతుందన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే మళ్లీ టీడీపీని అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి అకుల జయసత్య, యలమంచిలి పద్మజ, వాసా పద్మ, సింహాద్రి బేబీరాణి, దామర్ల పద్మజ, సారమేకల మాధవీ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టీడీపీలోకి చేరిన 25 కుటుంబాలు




- ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి సమక్షంలో చేరిన నేరడుచర్ల గ్రామవాసులు
- వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పాలన నచ్చకనే టీడీపీలో చేరిక

నేరడుచర్ల ( చైతన్యరథం) : ప్యాపిలి మండలం, నేరడుచర్ల గ్రామం నుండి 25 కుటుంబాలు వైసీపీ నుండి టీడీపీ లోకి లాల్ రెడ్డి, రామకృష్ణ, శ్రీనివాసులు అధ్వర్యంలో డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ... నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ, వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పాలన నచ్చక తెలుగుదేశంపార్టీ చేస్తున్న కార్యక్రమాలు, రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశంపార్టీతోనే సాధ్యం అనే ఉద్దేశ్యంతో తెలుగుదేశంపార్టీ లోకి చేరామని, వైసిపి పార్టీ లో కష్టపడిన ఎటువంటి గుర్తింపు లేదని కాబట్టే వైసిపి పార్టీ నీ వీడి టీడీపీ కండువా కప్పుకోవడం జరిగిందని వచ్చే ఎన్నికల్లో డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి గెలుపించుకొని రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర , సీనియర్ టిడిపి నాయకులు లక్ష్మినారాయణ యాదవ్, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, ప్యాపిలి మండలం టీడీపీ ప్రధాన కార్యదర్శి మెట్టుపల్లె సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ను ఇంటికి తరిమే రోజులు దగ్గరలోనే ఉన్నాయి

- చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలని జైలు నుంచి త్వరగా బయటకు రావాలని ప్రత్యేక పూజలు



మంత్రాలయం (చైతన్యరథం): వైసీపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రజలు ఇంటికి తరిమే రోజులు దగ్గరలోనే ఉన్నాయని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. ఆయన మంత్రాలయం నియోజకవర్గం కోసిగి టౌన్ లో క్లస్టర్ ఇంచార్జి భరద్వాజ్ శెట్టి అధ్యక్షతన బాబుతో నేను అనే కార్యక్రమంలో భాగంగా శ్రీ రేణుక ఎల్లమ్మ అవ్వ దేవాలయంలో చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలని జైలు నుంచి త్వరగా బయటకు రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి తిక్కా రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మేలు జరగాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని జగన్మోహన్ రెడ్డి తుగ్లక్ పరిపాలన చేస్తూ అక్రమంగా అక్రమ కేసులు పెట్టి చంద్రబాబు ను జైలు పంపడం ప్రజలు అందరు గమనిస్తూనే ఉన్నారని రానున్న రోజుల్లో జగన్కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పాలకుర్తి తిక్కారెడ్డి ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్రమే కాదు ప్రపంచం మొత్తం చంద్రబాబుకు మద్దతిస్తుంటే వైసీపీ నాయకులు ఎగతాళిగా మాట్లాడడం రాక్షస పాలనకు నిదర్శనమని పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో నన్ను ఆశీర్వదించాలని పాలకుర్తి తిక్కారెడ్డి ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జ్ఞానేష్, టీడీపీ సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న నాడిగేని రంగన్న, పంపాపతి, కొండగెని వీరారెడ్డి, యువనాయకులు రవితేజ శెట్టి,లక్ష్మీకాంత్, గోపాల్, డీలర్ నరసన్న, వడ్డే రామయ్య, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉమార్ సబ్, నాడిగేని వీరారెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షులు నాడిగేని మహాదేవ, ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు మారెప్ప, డీలర్ కప్పయ్య, వార్డ్ మెంబర్ వక్రాని వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, గవి గట్టు వీరయ్య, గుండెల వీరయ్య, వందగల్లు మాజీ సర్పంచ్ నరసింహులు, బెళగల్ ప్రభాకర్ రెడ్డి, ఉరుకుందు, గోపాల్, రాగయ్య ,వీరారెడ్డి, జయ కృష్ణ, రామయ్య, ఎంపిటిసి సభ్యులు రాజు, దావీదు, మారేష్, ఐ టిడిపి సాల్మన్ రాజ్, హనుమంతు, ఉసేని ,నారా లోకేష్ ఫౌండేషన్ అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 37వ రోజు రిలే దీక్షకు సంఘీభావంగా గన్నీ వీరాంజనేయులు



చిననింద్రకొలను (చైతన్యరథం): చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ఉంగుటూరు నియోజకవర్గం నిడమర్రు మండలం చిననింద్రకొలను గ్రామంలో గ్రామ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యం లో 37 వ రోజు జరుగుతున్న రిలే నిరహార దీక్షలో భాగంగా చిననింద్రకొలను గ్రామ తెలుగుదేశం కుటుంబ సభ్యులు మరియు నిడమర్రు మండల తెలుగుదేశం కుటుంబసభ్యులు దీక్షా శిబిరంలో చేస్తున్న దీక్షకు సంఘీభావంగా ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు దీక్ష చేశారు. ఈ దీక్షకు మాజీ పార్లమెంటు సభ్యులు మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) పాల్గొని సంఘీభావం తెలియజేశారు. వృద్ధులు సైతం బాబుతో మేము అంటూ సంఘీబావం తెలియజేశారు. ఈ దీక్ష లో తెలుగుదేశం కుటుంబసభ్యులు హాజరై సంఘీభావం తెలియజేశారు.

## మహిళా బిల్లు వెంటనే

# అమలు చేయాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్

ఢిల్లీ : పార్లమెంటులో ఇటీవల ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం జరిగింది. పార్లమెంటు ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో ఇటీవలే అది చట్టరూపం దాల్చింది. వచ్చే ఏడాదిలో జరిగే సార్వత్రిక ఎన్నికలకు ముందుగానే వీటిని అమలు చేయాలని పిటిషన్‌లో కోరారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన మహిళా బిల్లును "నారీ శక్తి వందన్ అధినియమ్' పేరుతో ప్రవేశపెట్టిన బిల్లుకు సెప్టెంబర్ నెలలో పార్లమెంటు ఉభయసభలు అమోదం పొందాయి. రాష్ట్రపతి అమోదం తెలపడంతో ఆ బిల్లు చట్టరూపం దాల్చింది. అయినప్పటికీ ఈ చట్టం ప్రస్తుతం అమల్లోకి వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. జనగణన, డీలిమిటేషన్ తర్వాత ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నట్లు బిల్లుపై చర్చ సందర్భంగా ప్రధాని మోదీ లోక్‌సభకు తెలిపారు. ఇలా ఈ చట్టం అమలు ఆలస్యమవుతుండటం కాంగ్రెస్ నేత డాక్టర్ జయ ఠాకూర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. చట్టం అమలుకు ఉన్న అడ్డంకులను తొలగించి, తక్షణమే ఈ రిజర్వేషన్లను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలాఉంటే, పార్లమెంట్‌లో ఇటీవల ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ కూడా డిమాండ్ చేశారు. ఈ దిశగా



ఇండియా (1014) కూటమి పార్టీలు ఐక్య పోరాటం చేస్తాయని అమె ప్రకటించారు. చెన్నైలో డీఎంకే మహిళా విభాగం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన 'మహిళా హక్కుల మహానాడు' సదస్సులో ఆమె ఈ విషయాన్ని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రాజీవ్‌గాంధీ 33 శాతం రిజర్వేషన్లు తెచ్చారని... అ స్ఫూర్తితో పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు నెగ్గేందుకు పెద్దఎత్తున ఒత్తిడి తెచ్చామన్నారు.

### గాజాలో బందీ

## అయిన 199 మంది ఇజ్రాయిలీలు

గాజా : పాలస్తీనాకు చెందిన హమాస్, ఇజ్రాయిల్ మధ్య ఘర్షణలు జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే గాజాలో ఉన్న హమాస్ ఉగ్రవాదుల ఆధీనంలో సుమారు 199 మంది బందీగా ఉన్నట్లు ఇజ్రాయిల్ పేర్కొన్నది. హమాస్ ఉగ్రవాదులు 199 మందిని కిడ్నాప్ చేశారని ఐడీఎఫ్ వెల్లడించింది. మిలిటరీ ప్రతినిధి డానియల్ హగారే ఈ విషయాన్ని మీడియాకు తెలిపారు.

తొలుత 155 మందిని కిడ్నాప్ చేసినట్లు పేర్కొన్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ సంఖ్యను 199కి పెంచేశారు. బందీలుగా తీసుకెళ్లినవారిలో ప్రాధానంగా వృద్ధులు, చిన్నారులు, మహిళలు ఉన్నారు. గాజా స్ట్రిప్‌లో ఉన్న బందీల గురించి కొంత సమాచారం తమకు చేరినట్లు ఐడీఎఫ్ ప్రతినిధి హగేరి తెలిపారు. తమ ప్రజల జీవితాలు ప్రమాదంలో పడే ఎటువంటి చర్యలు చేపట్టబోమన్నారు.



## ఈ నెల 21న ఉదయం 7 గంటలకు టీవీ-డీ1 టెస్ట్ ఫ్లైట్





హైదరాబాద్: గగన్‌యాన్ మిషన్ లో భాగంగా టీవీ-డీ1 టెస్ట్ ఫ్లయిట్‌ను ఈనెల 21వ తేదీన నిర్వహించనున్నారు. ఆ రోజున ఉదయం 7 గంటల నుంచి 9 గంటల మధ్య సమయంలో పరీక్ష చేపట్టే అవకాశాలు ఉన్నట్లు ఇస్రో తన ట్వీట్‌లో తెలిపింది. టెస్ట్ మాడ్యూల్‌కు చెందిన కొత్త ఫోటోలను ఇస్రో తన ట్విట్టర్‌లో పోస్టు చేసింది. శ్రీహరికోటలోని షార్ కేంద్రం నుంచి టీవీ-డీ1 టెస్ట్ ఫ్లయిట్ ఉంటుంది. అంతరిక్షంలోకి వ్యోమగాముల్ని పంపేందుకు ఇస్రో ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. దీని కోసం గగన్‌యాన్ ప్రాజెక్టును చేపట్టింది. అయితే ఆ ప్రాజెక్టులో కీలకమైన క్రూ మాడ్యూల్ పరీక్షకు ఇస్రో సిద్ధమైంది. నింగిలోకి వెళ్లి వచ్చే వ్యోమగాములకు చెందిన క్రూ మాడ్యూల్ టీవీ-డీ1ను లాంచింగ్ కోసం ఇటీవల కాంప్లెక్స్‌కు తీసుకువచ్చారు.
పీడనం లేనటువంటి క్రూ మాడ్యూల్ లోనే వ్యోమగాములు నింగిలోకి వెళ్తారు. ఈ పరీక్ష సమయంలో ఆ మాడ్యూల్ బంగాళాఖాతంలో ల్యాండ్ అవుతుంది. సముద్రం నుంచి ఇండియన్ నేవీ ఆ మాడ్యూల్ మెషన్‌ను భూమ్మీదకు తీసుకువస్తుంది. టీవీ-డీ1మాడ్యూల్ నిర్మాణం తుది దశలో ఉందని, ఈ మాడ్యూల్ 17 కిలోమీటర్ల ఎత్తుకు వెళ్లిన తర్వాత.. అబార్ట్ సీక్వెన్స్‌లో భాగంగా మళ్లీ భూమి మీదకు వస్తుందని ఇస్రో ఇటీవల తెలిపింది. పారాచూట్ల సాయంతో టీవీ-డీ1 దిగుతుంది. శ్రీహరికోట నుంచి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న సముద్ర ప్రాంతంలో ఆ మాడ్యూల్ ల్యాండ్‌కానున్నది.

## 2028 నుంచి ఒలింపిక్స్‌లో క్రికెట్..

- ఆమోదం తెలిపిన ఐవోసీ



ముంబై: ప్రతిష్ఠాత్మక ఒలింపిక్స్‌లో క్రికెట్ పునఃప్రవేశానికి అమోదం లభించింది. ఎప్పుడెప్పుడు విశ్వక్రీడల్లో క్రికెట్‌ను చూస్తామా అని ఎదురు చూస్తున్న అభిమానుల ఆశలు మరో ఐదేళ్లలో నెరవేరబోతున్నాయి. లాస్ ఏంజిల్స్ వేదికగా 2028లో జరిగే విశ్వక్రీడల్లో క్రికెట్‌ను భాగం చేసేందుకు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ఆమోదం తెలిపింది.
అక్టోబర్ 13న సమావేశమైన ఐవోసీ ఎగ్జిక్యూటివ్ బోర్డు.. క్రికెట్‌తో పాటు సాఫ్ట్‌బాల్, ఫ్లాగ్ ఫుట్‌బాల్, లాక్రోస్సె (సిక్సెస్), స్క్వాష్‌ను ఒలింపిక్స్‌లో భాగం చేయబోతున్నట్లు తెలిపింది. ఆ మేరకు ఆదివారం నుంచి ముంబైలో మొదలైన ఐవోసీ సెషన్స్‌లో ఈ ప్రతిపాదనను సభ్యుల ముందు ఉంచి ఓటింగ్ చేపట్టింది. ఈ ఓటింగ్‌లో 2028 నుంచి ఒలింపిక్స్‌లో క్రికెట్ ప్రవేశం ప్రతిపాదనకు ఆమోదం లభించింది. దాంతో లాస్‌ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో పురుషుల, మహిళల క్రికెట్ జట్లు టీ20 ఫార్మాట్‌లో బరిలోకి దిగనున్నాయి. ఇన్నాళ్లు ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియాకప్ లాంటి వాటికి పరిమితమైన టీమిండియా ఇప్పుడు ఒలింపిక్స్‌లోనూ పోటీ పడనుంది.

# ప్రభుత్వ కాంట్రాక్టర్ల ఇళ్లపై ఐటీ దాడులు

- రూ.94కోట్ల డబ్బు, బంగారం స్వాధీనం



ఢిల్లీ : ఐటీ శాఖ దాడుల్లో రూ.94 కోట్ల నగదు, ఆభరణాలను స్వాధీనం చేసుకున్న అధికారులు కర్ణాటకతో పాటు మరికొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వ కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేట్ డెవలపర్లపై దాడులు చేసిన ఆదాయపు పన్ను శాఖ రూ.8 కోట్ల విలువైన రూ.94 కోట్ల నగదు, బంగారం, వజ్రాభరణాలు, విదేశీ తయారీకి చెందిన 30 లగ్జరీ వాచీలను స్వాధీనం చేసుకుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ తెలిపిన ఈ ప్రకటనలో.. అక్టోబర్ 12న సోదాలు ప్రారంభించామని, బెంగళూరు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఢిల్లీలోని కొన్ని నగరాల్లో మొత్తం 55 ప్రాంగణాలను డిపార్ట్‌మెంట్ కవర్ చేసినట్లు సమాదారం. ఇంకా, నేరారోపణ చేసే సాక్ష్యాలు కూడా కనుగొన్నట్లు, వాటిని స్వాధీనం చేసుకున్నట్లు సీబీడీటీ తెలిపింది. ఈ సోదాల్లో సుమారు రూ. 94 కోట్ల నగదు, రూ. 8 కోట్లకుపైగా బంగారు, వజ్రాభరణాలు స్వాధీనం చేసుకున్నామని, ఇవి రూ. 102 కోట్లకు పైగా ఉన్నాయని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు ఒక ప్రకటనలో తెలిపింది. "ఇంకా, ఒక ప్రైవేట్ జీతం పొందే ఉద్యోగి ఆవరణలో విదేశీ తయారీకి చెందిన సుమారు 30 లగ్జరీ చేతి గడియారాల క్యాష్ కనుగొన్నాం" అని నిందితులను గుర్తించకుండానే పేర్కొంది. పన్ను ఎగవేత విధానం ప్రకారం, ఈ కాంట్రాక్టర్లు బోగస్ కొనుగోళ్లను బుక్ చేయడం, సబ్-కాంట్రాక్టర్లతో ఖర్చులను అసలైన క్లెయిమ్ చేయడం, అనర్హమైన ఖర్చులను క్లెయిమ్ చేయడం ద్వారా ఖర్చుల ద్రవ్యోల్బణం ద్వారా తమ ఆదాయాన్ని తగ్గించుకోవడంలో పాలుపంచుకున్నారని సూచిస్తుంది. కాంట్రాక్టు రశీదుల వినియోగంలో గుర్తించిన అవ కతవకల ఫలితంగా పెద్దఎత్తున లెక్కలు చూపని నగదు, అప్రకటిత ఆస్తుల సృష్టి జరిగింది. వస్తువుల రసీదు నోట్ ధ్రువీకరణలో వ్యత్యాసాల రూపంలో ఖర్చుల ద్రవ్యోల్బణాన్ని సూచించే సాక్ష్యం శోధన సమయంలో కనుగొన్నారు. బుక్ చేసిన కొనుగోళ్లు, వస్తువుల వాస్తవ భౌతిక రవాణాకు సంబంధించిన డాక్యుమెంటే షన్‌లో భారీ వ్యత్యాసాల ఆధారాలు కూడా బయటపడ్డాయి, సబ్-కాంట్రాక్టర్లతో బోగస్ లావాదేవీలకు సంబంధించి, వాటిలో కొన్ని కూడా శోధన సమయంలో కవర్ చేయబడ్డాయి.

# టెల్ అవివ్‌లో స్పైస్ సెట్ విమానానికి సాంకేతిక లోపం




టెల్ అవివ్: ఆపరేషన్ అజయ్ కింద న్యూఢిల్లీ నుంచి టెల్ అవివ్ వెళ్లిన స్పైస్ జెట్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. ఈ సాంకేతక లోపాన్ని సరిచేసేందుకు పొరుగు దేశమైన జోర్డాన్‌కు విమానాన్ని తరలించారు. హమాస్‌తో యుద్ధం కారణంగా ఇజ్రాయెల్‌లో చిక్కుకుపోయిన భారతీయ పౌరులను వెనక్కి తీసుకువచ్చేందుకు భారత ప్రభుత్వం 'ఆపరేషన్ అజయ్' పేరుతో విమానాలను నడుపుతోంది. స్పైస్ జెట్‌కు చెందిన ఏ340 విమానం ఈ ఆపరేషన్‌లో పాల్గొంటోంది.

స్పైస్ జెట్ విమానంలో సాంకేతిక లోపం కారణంగా జోర్డాన్‌కు విమానం తరలించడంపై విమానయాన సంస్థ తక్షణం ఎలాంటి కామెంట్ చేయలేదు. అయితే ఏ340 విమానం టెల్ అవివ్ వెళ్లినట్టు మాత్రం తెలిపింది. కాగా, ఆపరేషన్ అజయ్ పేరుతో కేంద్రం ఇంతవరకూ నాలుగు విమానాల్లో ఇజ్రాయెల్ నుంచి భారతీయులను న్యూఢిల్లీకి తీసుకువచ్చింది. 274 మంది ప్రయాణికులతో ప్రత్యేక విమానం ఆదివారంనాడు ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంది. అక్టోబర్ 7న ఇజ్రాయెల్ పట్టణాలపై హమాస్ దాడులు మొదలుపెట్టడంతో యుద్ధం మొదలైంది. ఇందుకు ప్రతిగా గాజాను అష్టదిగ్బంధం చేసేందుకు ఇజ్రాయెల్ మిలటరీ ఆపరేషన్‌కు దిగడంతో పరిస్థితి తీవ్రరూపం దాల్చింది. కల్లోలిత ప్రాంతాల్లో చిక్కుకున్న సుమారు 18,000 మంది భారతీయుల్లో స్వదేశానికి రావాలని కోరుకుంటున్న వారిని వెనక్కి తీసుకువచ్చేందుకు భారత ప్రభుత్వం అక్టోబర్ 12న ఆపరేషన్ అజయ్‌ను ప్రారంభించింది.

# గర్భవిచ్ఛిత్తికి నో చెప్పిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: గర్భవిచ్ఛిత్తికి అవకాశం కల్పించాలంటూ ఓ మహిళ పెట్టుకున్న అభ్యర్థనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. 26 వారాల గర్భాన్ని తొలగించేందుకు ఆ మహిళకు సుప్రీంకోర్టు అనుమతి ఇవ్వలేదు. శిశువులో ఎటువంటి సమస్య లేదని ఎయిమ్స్ వైద్యులు రిపోర్టు ఇచ్చారని, గర్భాన్ని తొలగించేందుకు అనుమతి ఇవ్వడం లేదని కోర్టు చెప్పింది. గర్భానికి 26 వారాల 5 రోజుల నిండాయని, ఈ సమయంలో గర్భవిచ్ఛిత్తికి అనుమతి ఇవ్వడం అంటే మెడికల్ టర్మినేషన్ యాక్టులోని 3, 5 సెక్షన్లను ఉల్లంఘించడమే అవుతుందని, ఆ చట్టం ప్రకారం తల్లికి ఎటువంటి ప్రమాదం లేదని, ఇది పిండానికి సంబంధించిన కేసు కాదు అని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ అన్నారు. గుండె చప్పుడును ఆపలేమని తన తీర్పు సందర్భంగా సీజే అన్నారు.

# ఇజ్రాయేల్ తిరిగి గాజాను ఆక్రమించుకోవడం పొరపాటు: జో బిడెన్

అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ రాబోయే రోజుల్లో ఇజ్రాయెల్ పర్యటనను పరిశీలిస్తున్నట్లు ఆ దేశ అధికారి ఒకరు చెప్పారు. అయితే, పర్యటన ఇంకా ఖరారు కాలేదని ఆయన తెలిపారు. అధ్యక్షుడు ప్రయాణించినట్లయితే, అది హమాస్ యొక్క క్రూరమైన దాడి తరువాత సానుభూతి, మద్దతు యొక్క శక్తివంతమైన చిహ్నంగా ఉంటుంది. ఇజ్రాయెల్ ప్రజలకు అమెరికా తమ వెనుక దృఢంగా నిలుస్తోందని వారికి వ్యక్తిగతంగా ధృవీకరించడానికి బిడెన్‌కు ఈ పర్యటన ఒక అవకాశం కానుంది. విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ ఇప్పటికే గత వారం మధ్యప్రాచ్యం చుట్టూ తిరుగుతూ హమాస్‌తో యుద్ధం విస్తృత ప్రాంతీయ వివాదాన్ని రేకెత్తించకుండా నిరోధించడానికి ప్రయత్నిస్తున్నారు. అక్టోబరు 7 దాడి తర్వాత కనీసం 30 మంది అమెరికా పౌరులతో సహా 1,400 మందికి పైగా మరణించిన తరువాత బిడెన్ తన బలమైన బహిరంగ ప్రకటనలు చేశాడు, ఇజ్రాయెల్ గాజాను తిరిగి ఆక్రమించకూడదని ఆదివారం ప్రసారం చేసిన మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో హెచ్చరించాడు. "ఇది పెద్ద తప్పు అని నేను



అనుకుంటున్నాను," బిడెన్ అన్నాడు. "చూడండి, గాజాలో ఏమి జరిగిందో, నా దృష్టిలో, హమాస్, మరియు హమాస్ యొక్క తీవ్ర అంశాలు పాలస్తీనా ప్రజలందరికీ ప్రాతినిధ్యం వహించవు. ఇజ్రాయెల్ మళ్లీ గాజాను ఆక్రమించడం పొరపాటు అని నేను భావిస్తున్నాను. ఇజ్రాయెల్ 2005లో గాజాను విడిచిపెట్టింది. మరుసటి ఏడాది జరిగిన ఎన్నికల్లో హమాస్ విజయం సాధించింది. అయినప్పటికీ, "ఉగ్రవాదులను వెలికి తీయడం...అవసరమైన అవసరం" అని బిడెన్ చెప్పాడు. గాజాలో పౌరులను చంపిన ఇజ్రాయెల్ లేదా దాని బాంబు దాడుల ప్రచారాన్ని విమర్శించడానికి బిడెన్, అతని పరిపాలన అధికారులు నిరాకరించారు. కానీ వారు ఇజ్రాయెల్, ఈజిప్ట్, ఇతర దేశాలను మానవతా సహాయం, అధ్వాన్నమైన సంఘర్షణ ప్రాంతంలోకి సరఫరా చేయడానికి అనుమతించాలని కోరారు. "ఇజ్రాయెల్ యుద్ధ నిబంధనల ప్రకారం నడుస్తుందని నేను విశ్వసిస్తున్నాను," అని బిడెన్ ఇంటర్వ్యూలో చెప్పారు. "ప్రజాస్వామ్య సంస్థలు, దేశాలు అనుసరించే ప్రమాణాలు ఉన్నాయి. గాజాలోని అమాయకులు ఔషధం మరియు ఆహారం, నీటిని పొందగలిగే అవకాశాన్ని కలిగి ఉండగలరని నేను విశ్వసిస్తున్నాను" అని బిడెన్ అన్నారు.

## పాక్ ప్రజలకు పెద్ద ఉపశమనం

### పెట్రోల్, డీజిల్‌పై రూ.40 తగ్గింపు



ఇస్లామాబాద్: పెద్ద ఉపశమనంగా, పాకిస్తాన్ తాత్కాలిక ప్రభుత్వం అక్టోబర్ 16, సోమవారం నుండి పెట్రోల్, డీజిల్ ధరలను రూ.40 తగ్గించింది. ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, అంతర్జాతీయ మార్కెట్‌లో క్షీణత మరియు రూపాయి విలువ పెరుగుదల ఫలితంగా అక్టోబర్ 31తో ముగిసే 16 రోజుల పాటు పెట్రోల్, హై-స్పీడ్ డీజిల్ (హెచ్ఎస్‌డి) ధరలు తగ్గుతాయి. పెట్రోల్ ధర లీటరుకు రూ.40 తగ్గిందని, హెచ్ఎస్‌డీ లీటరుకు రూ.15 తగ్గిందని ప్రకటన పేర్కొంది. దీంతో ఎక్స్-డిపో పెట్రోల్ ధర లీటరుకు దాదాపు రూ.284కి పడిపోయింది. "అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోలియం ధర తగ్గడం, యుఎస్ డాలర్‌తో పోలిస్తే పాక్ రూపాయి విలువ పెరగడంతో, పెట్రోలియం ఉత్పత్తుల వినియోగదారుల ధరలను సవరించాలని ప్రభుత్వం నిర్ణయించింది" అని పాక్ ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. అన్వార్-ఉల్ హక్ కాకర్ ప్రభుత్వం సెప్టెంబర్ వరకు రిటైల్ దశలో లీటరుకు పెట్రోల్, హై-స్పీడ్ డీజిల్ ధరలను వరుసగా రూ.58.43, రూ.55.83 చొప్పున పెంచి చరిత్రాత్మకంగా రూ.331-333కి పెంచడం గమనార్హం. దేశం భారీ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది, ఇక్కడ పౌరులు రోజువారీ నిత్యావసరాలను భారీ ధరకు కొనుగోలు చేయవలసి వస్తుంది. వాస్తవానికి ఆవాల నూనె లీటరు రూ.500, మైదా కిలో రూ.160కి చేరింది. అంతేకాకుండా, తాత్కాలిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక నిరసనలు నిర్వహించిన విషయం తెలిసినప్పటికీ ప్రభుత్వం ఇటీవల విద్యుత్ ధరలను పెంచింది.

## సూడాన్‌లో అంతర్యుద్ధం.. ఆరు నెలల్లో 9 వేల మంది మృతి

సూడాన్ సైన్యం, శక్తివంతమైన పారామిలిటరీ గ్రూపు మధ్య ఆరు నెలల యుద్ధం 9,000 మంది చనిపోయారు. "ఇటీవలి చరిత్రలో అత్యంత ఘోరమైన మానవతా పీడకలలలో ఒకటి" అని ఐక్యరాజ్యసమితి మానవతా చీఫ్ ఆదివారం చెప్పారు. మిలిటరీ చీఫ్ జనరల్ అబ్దెల్-ఫత్తా బుర్హాన్, పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ కమాండర్ జనరల్ మొహమ్మద్ హమ్దాన్ దగాలో మధ్య ఉద్రిక్తతలు బహిరంగ యుద్ధానికి దారితీసినప్పుడు ఏప్రిల్ మధ్య నుండి సూడాన్ గందరగోళంలో మునిగిపోయింది. "ఆరు నెలలుగా, పౌరులకు ... రక్తపాతం, భీభత్సం నుండి ఉపశమనం లేదు" అని యుఎన్ అండర్ సెక్రటరీ జనరల్ మార్టిన్ గ్రిఫిత్స్ యుద్ధం యొక్క ఆరు నెలల వార్షికోత్సవం సందర్భంగా ఒక ప్రకట నలో తెలిపారు. "అత్యాచారం, లైంగిక హింసకు సంబంధించిన భయంకరమైన నివేదికలు వెలువడుతూనే ఉన్నాయి." అని అన్నారు. ఈ పోరాటం మొదట్లో ఖార్టూమ్‌లో కేంద్రీకృతమై ఉంది, కానీ త్వరగా తూర్పు ఆఫ్రికా దేశంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించింది. ఈ పోరాటంలో 9,000 మంది వరకు మరణించారని, లక్షలాది మంది ప్రజలు తమ ఇళ్లలో నుండి సుడాన్ లోపల లేదా పొరుగు దేశాలలో సురక్షిత ప్రాంతాలకు వెళ్లారని గ్రిఫిత్స్



చెప్పారు. ఈ సంఘర్షణ "కమ్యూనిటీలు చీలిపోవడానికి దారితీసింది. ప్రాణాలను రక్షించే సహాయం అందుబాటులో లేని దుర్బల ప్రజలు లక్షలాది మంది పొరుగుదేశాలకు పారిపోయారు. యుఎన్ వలస ఏజెన్సీ ప్రకారం, సూడాన్‌లో 4.5 మిలియన్లకు పైగా ప్రజలు స్థానభ్రంశం చెందారు, అయితే 1.2 మిలియన్లకు పైగా ప్రజలు పొరుగు దేశాలలో ఆశ్రయం పొందారు. ఈ పోరాటంలో 25 మిలియన్ల మంది ప్రజలకు - దేశ జనాభాలో సగానికి పైగా - మానవతా సహాయం అవసరమని గ్రిఫిత్స్ చెప్పారు. విపత్తుతో పాటు, దేశంలోని రాజధాని, ఇతర ప్రాంతాలలో కలరా వ్యాప్తి వార్తలు వస్తున్నాయని, ఖార్టూమ్, కోర్డోఫాన్, ఖాదరిఫ్ ప్రావిన్సులలో 1,000 కంటే ఎక్కువ అనుమానిత కేసులు కనుగొన్నారని ఆయన చెప్పారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి, గ్రేటర్ ఖార్టూమ్ ప్రాంతం - ఖార్టూమ్, ఓమ్‌దుర్మాన్, ఖార్టూమ్ నార్త్ నగరాలు - జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వైమానిక దాడులు, షెల్లింగ్‌లతో యుద్ధభూమిగా మారింది.

## శ్రీలంక అదుపులో 27 మంది భారతీయ మత్స్యకారులు

శ్రీలంక నావికాదళం ఆదివారం నాడు 27 మంది భారతీయ మత్స్య కారులను అరెస్టు చేసి ఐదు పడవలను స్వా ధీనం చేసుకుంది. తమి ళనాడులోని రామనా థపురానికి చెందిన నిర్బ ంధిత మత్స్య కారులు మన్నార్, డెల్ఫ్ సమీపంలోని మన్నార్, జాఫ్నాలోని కచ్చ తీవు దీవుల వద్ద చేపల వేట సాగిస్తున్నారు. దీనికి ప్రతిగా రామనాథపురంలో మత్స్యకారులు నిరవధిక సమ్మె చేపట్టడంతో దాదాపు 7వేల మంది మత్స్యకారులు కార్యకలాపాలు స్తంభించిపోయాయి. తమ డిమాండ్ల అవశ్యకత, తమ సంఘం ఎదుర్కొంటున్న అనిశ్చిత పరిస్థితిని నొక్కి చెబుతూ నిరసన తెలుపుతున్న మత్స్యకారులు బుధవారం కూడా పెద్ద ఎత్తున ప్రదర్శనకు ప్లాన్ చేశారు. ఈ ఉద్రిక్తతల మధ్య, కేంద్ర మత్స్యశాఖ సహాయ మంత్రి ఎల్ మురుగన్ దౌత్యపరమైన పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలోని దాదాపు 15,000 మంది ప్రజల జీవితాలపై తమ నిరసన ప్రత్యక్ష ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఆయన సమ్మెలో ఉన్న మత్స్యకారులకు విజ్ఞప్తి చేశారు.

## ఉక్రెయిన్‌పై రష్యా తాజా దాడులు

### ఆరుగురి మృతి



మాస్కో: రష్యా, ఉక్రెయిన్ మధ్య వివాదం తగ్గుముఖం పట్టే సంకేతాలు కనిపించ కపోవడంతో, మాస్కో యొక్క తాజా దాడితో ఖెర్సన్, డొనెట్స్క్ ప్రాంతాల్లో గత 24 గంటల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఖెర్సన్ గవర్నర్ ఒలెక్సాండర్ ప్రోకుడిన్ ప్రకారం, వారాంతంలో 100 కంటే ఎక్కువ గుండ్లు ఈ ప్రాంతాన్ని పేల్చడంతో ఇద్దరు వ్యక్తులు మరణించారు మరియు ముగ్గురు గాయపడ్డారు. దీని తర్వాత ఖేర్సన్ నగరంలో కీలకమైన మౌలిక సదుపాయాలపై గైడెడ్ బాంబు దాడి జరిగింది, ఇది పాక్షికంగా బ్లాక్‌అవుట్, నీటి సరఫరాకు అంతరాయం కలిగించిందని నగరం యొక్క మిలిటరీ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ రోమన్ మ్రోచ్కో చెప్పారు. డొనెట్స్క్‌లో మరో ఇద్దరు వ్యక్తులు మరణించారు. ఖార్కివ్ ప్రాంతంలోని వారి ఇంటిపై రష్యా వైమానిక దాడి చేయడంతో 57 ఏళ్ల వ్యక్తి మరియు 54 ఏళ్ల మహిళ మరణించారు. మరోవైపు, పశ్చిమ రష్యాపై రాత్రిపూట దాడిలో ఉక్రెయిన్ 27 డ్రోన్‌లను ప్రయోగించినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ఆదివారం ప్రకటించింది. వీటిలో, 18 డ్రోన్‌లు కుర్స్క్ ప్రాంతంపై కాల్చివేయబడ్డాయి, ఉక్రెయిన్ సమీపంలోని ఖలీనో మిలిటరీ ఎయిర్‌ఫీల్డ్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు సూచిస్తుంది. కుర్స్క్ గవర్నర్ రోమన్ స్టారోవోయిట్ మాట్లాడుతూ, ఈ ప్రాంతం యొక్క నేమ్‌సేక్ రాజధాని మరియు సమీపంలోని జోరినో గ్రామంలో శిధిలాలు పడిపోయాయని చెప్పారు. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. రష్యాలోని బెల్గోరోడ్ ప్రాంతంపై మరో రెండు డ్రోన్‌లను కూల్చివేసినట్లు అధికారులు తెలిపారు, అయితే మిగిలిన ఏడు డ్రోన్‌ల విధిని ధృవీకరించలేదు అని చెప్పారు.

## హమాస్ చేతిలో బందీలుగా 199 మంది: ఇజ్రాయేల్




టెల్‌అవీవ్: గాజా స్ట్రిప్‌లో గత వారం తమ ఘోరమైన దాడిని అమలు చేసినప్పటి నుండి మొత్తం 199 మందిని హమాస్ ఉగ్రవాదులు బందీలుగా పట్టుకున్నారని ఇజ్రాయెల్ సైన్యం సోమవారం తెలిపింది. హమాస్ చేతిలో బందీలుగా ఉన్న వారి సంఖ్య 199కి పెరిగినట్లు సైనిక ప్రతినిధి డేనియల్ హగారి మీడియా సమావేశంలో చెప్పారు, గతంలో 155 మంది బందీలుగా ఉన్నట్లు తెలిపారు. బందీలుగా ఉన్నవారి కుటుంబాలకు మద్దతు, సమాచారం అందించడానికి అధికారులు సంప్రదించారు. హమాస్ ఉగ్రవాదులు బలవర్ధకమైన సరిహద్దులను ఉల్లంఘించిన ఒక రోజు తర్వాత ఇజ్రాయెల్ ఇస్లామిస్ట్ గ్రూపుపై యుద్ధం ప్రకటించింది, దీని ఫలితంగా 1,400 మందికి పైగా మరణించారు, ప్రధానంగా పౌరులు, కాల్చి చంపబడ్డారు. ఏడు రోజుల కనికరంలేని బాంబు దాడులు మొత్తం పొరుగు ప్రాంతాలను నాశనం చేశాయి, రెండు వైపులా మొత్తం 3,000 మంది ప్రాణాలు కోల్పోయారు. యుద్ధం తీవ్రతరం కావడంతో, ఇజ్రాయెల్ సైన్యం గాజా స్ట్రిప్‌కు ఉత్తరాన ఉన్న 1.1 మిలియన్ పాలస్తీనియన్లకు తరలింపు ఆదేశాలు జారీ చేసింది. దాని 2.4-మిలియన్ల జనాభాలో దాదాపు సగం మంది, వారి భద్రత కోసం దక్షిణం వైపుకు వెళ్లాలని కోరారు. ఇజ్రాయెల్‌కు గట్టి మద్దతుదారుగా ఉన్న యునైటెడ్ స్టేట్స్ హింసాత్మక వ్యాప్తి గురించి ఆందోళన వ్యక్తం చేసింది. తూర్పు మధ్యధరా ప్రాంతానికి రెండు విమాన వాహక నౌకలను నిరోధకంగా మోహరించింది. అమెరికా సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఆంటోనీ బ్లింకెన్ మధ్యప్రాచ్య రాజధానులలో ఈ ప్రాంతంలో విస్తృత సంక్షోభాన్ని నివారించడానికి దౌత్యపరమైన పర్యటనలను ప్రారంభించారు. ఉద్రిక్తతలను తగ్గించడానికి ఈ ప్రాంతంలో తన ప్రభావాన్ని ఉపయోగించాలని బ్లింకెన్ చైనాకు విజ్ఞప్తి చేసింది. అయితే, ఆదివారం నాడు, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి ఇజ్రాయెల్ ప్రతిస్పందనను విమర్శిస్తూ, అది "ఆత్మ రక్షణ పరిధిని మించిపోయింది" అని పేర్కొంది.అతను ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు, అతని అత్యవసర ప్రభుత్వాన్ని "గాజా ప్రజల సామూహిక శిక్ష"గా పేర్కొన్న దానిని నిలిపివేయాలని పిలుపునిచ్చారు.